11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక    PEN POWER TELUGU DAILY    ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1  సంచిక : 41  పేజీలు : 8  సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)  ప్రచురణ : తాడేపల్లిగూడెం  మంగళవారం 23 డిసెంబర్ 2025  వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 41 PAGES : 8  EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )  PUBLISHED : THADEPALLI GUDEM  TUE 23 DECEMBER 2025  PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

# నేడు సీఎం చంద్రబాబు 'క్వాంటం టాక్'...

## 50 వేల మంది టెక్ విద్యార్థులను ఉద్దేశించి కీలక ప్రసంగం

- నేడు టెక్ విద్యార్థులతో మాట్లాడనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- క్వాంటం ప్రోగ్రామ్‌కు 50 వేల మందికి పైగా రిజిస్ట్రేషన్లు
- నమోదు చేసుకున్నవారిలో 51 శాతం మంది అమ్మాయిలే!
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఐబీఎం, టీసీఎస్‌లో ఇంటర్న్‌షిప్
- అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం



పెన్ పవర్ డెస్క్:క్వాంటం టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా 'క్వాంటం టాక్' పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు (డిసెంబరు 23) ఉదయం 9:30 గంటలకు టెక్ విద్యార్థులను ఉద్దేశించి డిజిటల్ మాధ్యమం ద్వారా ప్రసంగించనున్నారు. క్వాంటం ఐటీ కంపెనీలైన క్యూబిట్, వైసర్‌లతో కలిసి ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఈ క్వాంటం ప్రోగ్రామ్ కోసం కేవలం 10 రోజుల వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో 51 శాతం మంది మహిళా విద్యార్థులే ఉండటం విశేషం. అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దడంతో పాటు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన మానవ వనరులను సిద్ధం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. తన ప్రసంగంలో సీఎం చంద్రబాబు ఏపీలో క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక రోడ్‌మ్యాప్‌ను వివరించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 3 వేల మందికి ఉన్నత స్థాయి శిక్షణ ఇవ్వనున్నారు. వీరి నుంచి ఎంపిక చేసిన 100 మంది విద్యార్థులకు ఐబీఎం, టీసీఎస్ వంటి ప్రముఖ కంపెనీలతో పాటు కేంద్ర ప్రభుత్వ సంస్థలైన సీఎస్ఐఆర్, సీడాక్, నేషనల్ క్వాంటం మిషన్‌లలో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తారు. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా, రాబోయే మూడేళ్లలో ఏపీ నుంచి లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి అభయ్ కరాండికర్, ఐఐటీ చెన్నై డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి, వైసర్ డైరెక్టర్ ప్రాచీ వఖారియా వంటి ప్రముఖులు పాల్గొననున్నారు.

## సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

- నేషనల్ హెరాల్డ్ కేసులో హైకోర్టు నోటీసులు
- ఈడీ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరణ
- ట్రయల్ కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన ఈడీ

వివరాలు 2లో..



## కర్ణాటకలో సీఎం మార్పును డిసైడ్ చేసేది ఆయనే



- కర్ణాటక నాయకత్వ మార్పుపై రాహుల్ గాంధీదే తుది నిర్ణయమని చెప్పిన సిద్ధరామయ్య
- అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటాననని స్పష్టీకరణ
- సీఎం మార్పుపై పదేపదే ప్రశ్నిస్తున్న మీడియాపై అసహనం వ్యక్తం చేసిన సీఎం
- డీకే శివకుమార్‌తో రాజన్న భేటీని సమర్థించిన ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

## ట్రావెల్ వ్లాగర్ స్వాతి రోజాను అభినందించిన పవన్ కల్యాణ్...

- డిప్యూటీ సీఎం పవన్‌ను కలిసిన జెన్ జెడ్ వ్లాగర్ స్వాతి రోజా
- ఆధ్యాత్మిక యాత్ర చేస్తున్న స్వాతికి పవన్ అభినందనలు
- శ్రీశైలంలో ఇబ్బందుల నేపథ్యంలో ప్రత్యేక దర్శనాల ఏర్పాటు
- పవన్ చూపిన చొరవకు కృతజ్ఞతలు తెలిపిన యువ యాత్రికురాలు



పెన్ పవర్ డెస్క్:దేశవ్యాప్తంగా ఒంటరిగా బైక్‌పై ఆధ్యాత్మిక యాత్ర చేస్తున్న జెన్ జెడ్ ట్రావెల్ వ్లాగర్ స్వాతి రోజాను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. సోమవారం మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె పవన్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమ య్యారు. స్వాతి చేస్తున్న

వివరాలు 2లో..

## నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన మంత్రి కందుల దుర్గేశ్



- ఉగాది నాటికి నంది అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్న కందుల దుర్గేశ్
- సినీ ప్రముఖులతో త్వరలోనే సమావేశం నిర్వహిస్తామని వెల్లడి
- ఏపీలో షూటింగులు చేసుకునే సినిమాలకు ప్రోత్సాహకాలు ఇస్తామన్న మంత్రి

వివరాలు 2లో..

## ఉద్యోగాలు మా బాధ్యత కాదు... చేతులెత్తేసిన పాక్ ప్రభుత్వం!

- ఉద్యోగాల కల్పన ప్రభుత్వ బాధ్యత కాదు
- ఆ బాధ్యత ప్రైవేటు రంగందేనన్న పాక్ ఆర్థిక మంత్రి
- దేశంలో 80 లక్షల మందికి పైగా నిరుద్యోగులు
- ప్రభుత్వ వైఫల్యాలతో కుప్పకూలుతున్న పరిశ్రమలు
- పెట్టుబడులు లేక పారిశ్రామిక రంగం తీవ్ర సంక్షోభం



పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్‌లో తీవ్ర ఆర్థిక సంక్షోభం, పెరుగుతున్న నిరుద్యో గంపై ఆ దేశ ప్రభుత్వం కీలక వ్యాఖ్యలు చేసింది. ఉద్యో గాల కల్పన ప్రభుత్వ

వివరాలు 2లో..

## మాస్కోలో కారు బాంబు దాడి.. రష్యాకు చెందిన కీలక జనరల్ మృతి

- బాంబు దాడిలో మృతి చెందిన ఆపరేషనల్ అడిషనల్ ట్రైనింగ్ డైరెక్టర్ అధిపతి
- ఆయన కారు కింద అమర్చిన పరికరం పేలడంతో మృతి
- ఈ దాడి వెనుక ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ హస్తం ఉన్నట్లు అనుమానాలు



పెన్ పవర్ డెస్క్:మాస్కోలో జరిగిన కారు బాంబు దాడిలో కీలక రష్యా సైనిక జనరల్ ఒకరు మృతి

వివరాలు 2లో..

## అమరావతిలో కల్చరల్ సెంటర్... సీఆర్డీఏ సమావేశంలో కీలక నిర్ణయం

- అమరావతిలో కల్చరల్ సెంటర్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆదేశం
- జోన్-8 ఎల్పీఎస్ లేఅవుట్ అభివృద్ధికి రూ.1358 కోట్ల కేటాయింపు
- క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణం గడువులోగా పూర్తి చేయాలని సూచన
- వివిధ అభివృద్ధి పనులకు 56వ సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం
- రాజధాని రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం



పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతిలో రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఒక ఆధునిక కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. దీని కోసం వెంటనే అనువైన భూమిని గుర్తించాలని సూచించారు. నేడు సచివాలయంలో జరిగిన 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి, పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా రాజధాని అభివృద్ధి పనులపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు అమరావతిలో ఒక వేదిక ఉండాలి. రాష్ట్ర సంస్కృతికి అద్దంపట్టేలా కల్చరల్ సెంటర్ నిర్మాణం చేపట్టాలి. నిర్దేశిత గడువులోగా క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలి. భూములిచ్చిన రైతులకు కేటాయించిన ప్లాట్ల వద్ద పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. వారి సమస్యలను ఏమాత్రం జాప్యం చేయకుండా పరిష్కరించాలి," అని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలోని అటవీ ప్రాంతాలను అభివృద్ధి

వివరాలు 2లో..

## ఏపీలో అధికార పార్టీలకు కార్పొరేట్ అండ

### టీడీపీకి రూ.83 కోట్లు, జనసేనకు రూ.25 కోట్లు

- టీడీపీ, జనసేన పార్టీలకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారీగా విరాళాలు
- ఫార్మా, సోలార్, రియల్ ఎస్టేట్ రంగాల నుంచి పెద్ద మొత్తంలో విరాళాలు
- టీడీపీకి ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి రూ.40 కోట్ల భారీ విరాళం
- రాజకీయ పార్టీలకు ప్రధాన మార్గంగా మారిన ఎలక్టోరల్ ట్రస్టులు
- జనసేనకు వ్యక్తుల నుంచి అధికంగా నిధులు, ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి శూన్యం

వివరాలు 2లో..





## ఛత్తీస్ గఢ్ సరిహద్దులో మావోయిస్టుల భారీ డంప్ ధ్వంసం

- మీనాగట్ట అడవుల్లో ఆయుధ తయారీ కేంద్రం
- ధ్వంసం చేసిన భద్రతా దళాలు
- భారీ ఎత్తున పేలుడు పదార్థాలు స్వాధీనం

పెన్ పవర్ డెస్క్:ఒడిశా-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టులు దాచిపెట్టిన భారీ ఆయుధ సామగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టుల కదలికలపై అందిన పక్కా సమాచారంతో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టిన జవాన్లు, మీనాగట్ట అడవుల్లో భూమిలో పాతిపెట్టిన పేలుడు పదార్థాలను మరియు ఆయుధాలను వెలికితీశారు. సరిహద్దు జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు

వివరాలు 2లో..

## మేక తలలు నరికి, రక్తాభిషేకాలు చేయిస్తున్నారు

- చిన్నపిల్లలతో రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు పెట్టిస్తున్నారన్న అనిత
- నేర ప్రవృత్తిని పెంపొందిస్తున్నారని మండిపాటు
- వచ్చే ఎన్నికల్లో కూడా వైసీపీకి ప్రజలు బుద్ధి చెబుతారని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:వైసీపీపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత మరో సారి విమర్శలు గుప్పించారు. వైసీపీ బాధ్యతా రహి తమైన ప్రతిపక్షంగా తయారైందని మండిపడ్డారు. చిన్నపిల్లలతో

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# గళం విప్పేదెన్నడు...? గ్రౌండ్ లెవెల్లో బలోపేతం అయ్యేదెప్పుడు?

జనసేన అధినేత పవన్ కల్యాణ్ చరిష్మాకు తిరుగులేదు. ఆయనకు లక్షలాది మంది అభిమానులున్నారు. అదే ఆయన బలం.. బలగం. ఇక సామాజికవర్గం పరంగా కూడా ఆంధ్రప్రదేశ్ లో శాసించే స్థాయిలో ఉండటం పవన్ కల్యాణ్ కు కలిసి వచ్చే అంశం. అయినా పవన్ కల్యాణ్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా, పార్టీని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించే దిశగా ప్రయత్నాలు మాత్రం చేయడం లేదన్నది వాస్తవం. రెండేళ్ల నుంచి పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. ఇన్నాళ్లూ తాను అధికారానికి కొత్త కావడంతో తనకు అప్పగించిన శాఖలపై అధ్యయనం చేయడానికేనని పవన్ కల్యాణ్ చెబుతున్నప్పటికీ ఆయన మాటలను క్యాడర్ నమ్మింది. బలీయమైన శక్తిగా....కానీ పవన్ కల్యాణ్ కు రాష్ట్రంలో బలీయమైన శక్తిగా, క్షేత్రస్థాయిలో పట్టున్న పార్టీగా జనసేనను తీర్చి దిద్దే ఉద్దేశ్యం మాత్రం కనిపించడం లేదు. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన వ్యక్తి అని పవన్ ప్రశంసిచేవారున్నా ఆ డైలాగు సినిమాలకే సరిపోతుంది. బలముంటేనే కూటమిలో పై చేయి సాధించడానికి వీలవుతుంది. లేకుంటే జనసేన చేతులు కింద ఉండాల్సిందేనన్న వాస్తవ విషయాన్ని మాత్రం పవన్ కల్యాణ్ మర్చిపోతున్నారని పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటి వరకూ చాలా నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులు లేకపోవడం, బూత్ లెవెల్ కమిటీలు నియమించకపోవడంతో పాటు జిల్లాల వారీగా నేతలతో సమావేశం కాకపోవడం కూడా పవన్ రాజకీయాలను లైట్ గా తీసుకుంటున్నట్లు తెలిసింది. ప్రస్తుత హోదాతోనే...ప్రస్తుతం ఆంధ్రా రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్. కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఆయన బిజీగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ తన ప్రస్తుత హోదాతోనే వంద శాతం సంతృప్తిగా ఉన్నట్టు కనిపిస్తున్నట్లే ఉది. పవన్ కల్యాణ్ తీరు చూస్తుంటే తనకు ఈ బాధ్యత చాలు అన్నట్లు ఉంది. ఇది ఆయన సింప్లిసిటీకి నిదర్శనం కావొచ్చు, కానీ 'సీఎం .. సీఎం' అని నినదించే పవన్ కల్యాణ్ అభిమానుల ఆశలపై నీళ్లు చల్లినట్లేనని కామెంట్స్ వినపడుతున్నాయి. బూత్ స్థాయి కమిటీలు, నియోజకవర్గ ఇన్చార్జిల వ్యవస్థ లేకపోతే ఎన్నికల్లో కోరినన్ని సీట్లు కూడా దక్కవన్న ఆందోళన జనసైనికుల్లో ఉంది. పార్టీ ఏర్పాటయి పదేళ్లు కావస్తున్నా పటిష్టమైన క్యాడర్ అంటూ లేకపోవడం ఖచ్చితంగా బలహీనమే. ఓట్లగా మారాలంటే...మరొకవైపు పవన్ కల్యాణ్ కు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. అవి ఓట్లగా మారతాయనుకుంటే పొరపాటే. గళం విప్పాలి. కాపు సామాజికవర్గం తానున్నానంటూ పవన్ గట్టి సంకేతాలను కూడా పంపగలగాలి. అప్పుడే సాలిడ్ ఓటు బ్యాంకు జనసేన సొంత మవుతుంది. మొన్నటి ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేటుతో విజయం సాధించడానికి యాభై శాతం పవన్ కల్యాణ్ క్రేజ్ అయితే. మరొక యాభై శాతం కూటమి పొత్తు వల్లనేనన్నది వాస్తవం. ఒంటరిగా ప్రభుత్వాన్ని స్థాపించే స్థాయికి ఇంకా పార్టీ ఎదగాల్సి ఉంటుంది. పవన్ కల్యాణ్ కింగ్ మేకర్ గానే ఉండదలచుకున్నట్లుంది. కింగ్ అవ్వాలన్న ఉద్దేశ్యం ఆయనలో కనిపించడం లేదన్న అభిప్రాయం జనసేన నేతల్లోనే వ్యక్తమవుతుంది. మరి పవన్ ఫ్యాన్స్ కోరిక తీర్చేలా మారతారా? లేదా? అన్నది చూడాలి.

# ఛత్తీస్ గఢ్ సరిహద్దులో మావోయిస్టుల భారీ డంప్ ధ్వంసం

భారీ విధ్వంసానికి ప్లాన్ చేస్తున్నట్లు ఇంటిలిజెన్స్ వర్గాల నుంచి సమాచారం అందింది. దీనితో రంగంలోకి దిగిన ప్రత్యేక బలగాలు, స్థానిక పోలీసు దళాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ తనిఖీల్లో మావోయిస్టుల ఆయుధ తయారీ కేంద్రాన్ని, ప్రదేశంలో మావోయిస్టులు నిల్వ చేసిన భారీ ఆయుధ గిడ్డంగిని గుర్తించారు. ఆయుధ తయారీ కేంద్రాన్ని ధ్వంసం చేసి, అక్కడున్న ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, స్వాధీనం చేసుకున్న వాటిలో భారీ ఎత్తున ఐఈడీ పేలుడు పదార్థాలు, వైర్లు, డిటోనేటర్లు, మందుగుండు సామగ్రి మరియు కొన్ని దేశవాళీ తుపాకులు ఉన్నాయి. వీటితో పాటు మావోయిస్టులకు సంబంధించిన యూనిఫామ్‌లు, కిట్ బ్యాగులు మరియు విప్లవ సాహిత్యాన్ని కూడా భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు లభించడంతో ఆ ప్రాంతంలో అదనపు బలగాలను రంగంలోకి దించారు. మావోయిస్టులు భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకుని ఈ పేలుడు పదార్థాలను అమర్చాలని భావించి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతమంతా జల్లెడ పడుతున్నామని, అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

# కర్ణాటకలో సీఎం మార్పును డిసైడ్ చేసేది ఆయనే

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరదించేలా సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర సీఎం మార్పు రగడపై అగ్రనేత నేత రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకుంటారని అన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికే తామంతా కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం తన సొంతూరు మైసూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం మార్పుపై మీడియా పదేపదే చర్చించడంపై సిద్ధరామయ్య అసహనం వ్యక్తం చేశారు. "ఈ విషయంపై ఇన్ని ప్రశ్నలు ఎందుకు? నేను ఇప్పటికే శాసనసభలో దీని గురించి మాట్లాడాను. మళ్ళీ చర్చ అనవసరం" అని అన్నారు. తాను పూర్తికాలం సీఎంగా కొనసాగుతానని ఇటీవల అసెంబ్లీ వేదికగా ప్రకటించిన సిద్ధరామయ్య, తాజా వ్యాఖ్యలతో బంతిని అధిష్ఠానం కోర్టులోకి నెట్టారు. గతవారం మంత్రి కేఎన్ రాజన్న, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో భేటీ అయిన విషయంపై అడిగిన ప్రశ్నకు సిద్ధరామయ్య స్పందిస్తూ.. "డీకే శివకుమార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు. ఆయన్ను కలవడంలో తప్పేముంది?" అని ప్రశ్నించారు. మరోవైపు, సిద్ధరామయ్య, శివకుమార్ మధ్య ఆధిపత్య పోరుపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. కాంగ్రెస్ అధిష్ఠానానికి ఈ సమస్యను పరిష్కరించే సత్తా లేదని ఎద్దేవా చేస్తోంది. ఈ వారంలో డీకే శివకుమార్ ఢిల్లీ పర్యటనకు వెళ్లనుండటం, శనివారం జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి సిద్ధరామయ్యకు ఆహ్వానం అందే అవకాశం ఉండటంతో.. కర్ణాటక రాజకీయాలు మరింత వేడెక్కాయి.

# ఏపీలో అధికార పార్టీలకు కార్పొరేట్ అండ

ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ (టీడీపీ), జనసేన పార్టీలకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను భారీగా విరాళాలు అందాయి. ఫార్మా, పునరుత్పాదక ఇంధన (సోలార్), రియల్ ఎస్టేట్ రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీలతో పాటు పలువురు వ్యక్తులు ఈ పార్టీలకు పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చారు. 2024 జూన్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, పార్టీలు తమ విరాళాల వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించాయి. ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో ఈ వివరాలకు ప్రాధాన్యత ఏర్పడింది.

**టీడీపీకి రూ.83.03 కోట్లు**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీకి 2024-25లో మొత్తం రూ.83.03 కోట్ల విరాళాలు అందాయి. గతేడాది వచ్చిన రూ.100.18 కోట్లతో పోలిస్తే ఇది రూ.17.15 కోట్లు తక్కువ. ఈ నిధులలో రూ.38 కోట్లను పేదల ఆరోగ్య పథకం వంటి కార్యక్రమాలకు కేటాయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. "మాకు అందిన ప్రతీ రూపాయికి జవాబుదారీగా ఉంటాం" అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. టీడీపీకి విరాళాలు ఇచ్చిన వారిలో ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.40 కోట్లతో అగ్రస్థానంలో నిలిచింది. హైదరాబాద్‌కు చెందిన నాట్కో ఫార్మా రూ.7 కోట్లు, బెంగళూరుకు చెందిన వర్సిటీ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ రూ.5 కోట్లు, ఏబీ జనరల్ ట్రస్ట్ రూ.5 కోట్లు, ట్రయంఫ్ ట్రస్ట్ రూ.4 కోట్లు అందించాయి. ప్రకాశం జిల్లాకు చెందిన ప్రియా ఆక్వా ఫార్మ్స్, బెంగళూరుకు చెందిన యునైటెడ్ టెలీ లింక్స్ చెరో రూ.2 కోట్లు ఇచ్చాయి. సోలార్ విద్యుత్ రంగానికి చెందిన పలు కంపెనీలు కూడా టీడీపీకి నిధులు అందించాయి. ఇక వ్యక్తుల పరంగా శరత్ బాబు బొల్లినేని, కృష్ణ మోహన్ బొల్లినేని తలా రూ.2 కోట్లు విరాళంగా ఇచ్చారు.

**జనసేనకు రూ.25.33 కోట్లు**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీకి ఇదే ఆర్థిక సంవత్సరంలో రూ.25.33 కోట్ల విరాళాలు అందాయి. పార్టీకి ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి ఎలాంటి నిధులు అందకపోవడం గమనార్హం. జనసేనకు వ్యక్తులు, కార్పొరేట్ సంస్థల నుంచి విరాళాలు అందాయి. హైదరాబాద్ షాద్‌నగర్‌కు చెందిన రవికుమార్ ఆకుల అత్యధికంగా రూ.5 కోట్లు విరాళం ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన ఆర్వీఎం కన్‌స్ట్రక్షన్స్ రూ.3 కోట్లు, డీవీకే కన్‌స్ట్రక్షన్స్ రూ.2 కోట్లు, నాట్కో ఫార్మా రూ.1 కోటి, ఉద్దరాజు శ్రీరామ లక్ష్మీపతి భోగరాజు రూ.1 కోటి చొప్పున విరాళాలు అందించారు. "రూ.10, రూ.20 ఇచ్చే చిన్న దాతలు, పెన్షనర్లు, పార్టీ కార్యకర్తల మద్దతు మరువలేనిది" అని జనసేన అధికార ప్రతినిధి అజయ్ కుమార్ వేములపాటి కృతజ్ఞతలు తెలిపారు.

**బీజేపీకి రూ.6,088 కోట్లు**

కాగా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి ఏకంగా రూ. 6,088 కోట్ల విరాళాలు అందాయి. అంతకుముందు ఏడాదితో (రూ. 3,967 కోట్లు) పోలిస్తే ఇది 53 శాతం అధికం. గత ఆరేళ్లలో బీజేపీకి ఇదే అత్యధిక విరాళాల సేకరణ కావడం గమనార్హం. బీజేపీకి అందిన విరాళాలు, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌కు వచ్చిన నిధుల (రూ. 522.13 కోట్లు) కంటే దాదాపు 12 రెట్లు ఎక్కువ. డజనుకు పైగా ప్రతిపక్ష పార్టీలకు అందిన మొత్తం విరాళాలతో పోల్చినా, బీజేపీకి వచ్చిన నిధులు 4.5 రెట్లు అధికంగా ఉన్నాయి. ఎలక్టోరల్ బాండ్ల స్థానంలో ఇప్పుడు ఎలక్టోరల్ ట్రస్టులు కీలక నిధుల సమీకరణ మార్గంగా మారాయి. బీజేపీకి అందిన మొత్తం విరాళాల్లో 61 శాతం, అంటే రూ. 3,744 కోట్లు ఈ ట్రస్టుల ద్వారానే వచ్చాయి. ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్, ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్ వంటివి ప్రధాన పాత్ర పోషించాయి. దేశంలోని అతిపెద్ద కార్పొరేట్ సంస్థలైన టాటా గ్రూప్, ఎల్&టీ, మేఘా ఇంజినీరింగ్, ఓపీ జిందాల్ గ్రూప్, మహీంద్రా వంటివి ఈ ట్రస్టులకు భారీగా విరాళాలు అందించాయి. అత్యధికంగా టాటా గ్రూప్ నిధులు సమకూర్చిన సంస్థగా నిలిచింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, వేదాంత లిమిటెడ్ వంటి సంస్థలు కూడా బీజేపీకి భారీగా విరాళాలు ఇచ్చాయి.

# ఉద్యోగాలు మా బాధ్యత కాదు... చేతులెత్తేసిన పాక్ ప్రభుత్వం!

- మొదటి పేజి తరువాయి

బాధ్యత కాదని, ఆ పని పూర్తిగా ప్రైవేటు రంగమే చూసుకోవాలని పాక్ ఆర్థిక మంత్రి ముహమ్మద్ ఔరంగజేబు స్పష్టం చేశారు. తీవ్రమైన ఆర్థిక ఒడిదొడుకులు, ఉద్యోగాల కొరతతో సతమతమవుతున్న దేశంలో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రస్తుతం పాకిస్థాన్‌లో నిరుద్యోగం రేటు 7.1 శాతానికి చేరింది. అధికారిక లెక్కల ప్రకారమే దేశంలోని 7.72 కోట్ల కార్మిక శక్తిలో 80 లక్షల మందికి పైగా ఉద్యోగాలు లేకుండా ఉన్నారు. పేదరికం, అల్పాదాయం పెరిగిపోవడంతో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో, ఉద్యోగ కల్పనకు అనువైన వాతావరణాన్ని సృష్టించాల్సిన ప్రభుత్వమే బాధ్యత నుంచి తప్పుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రైవేటు రంగం ఎందుకు విఫలమవుతోంది?**

సిద్ధాంతపరంగా ఉద్యోగాల కల్పనలో ప్రైవేటు రంగం కీలకమే అయినప్పటికీ, పాకిస్థాన్‌లో అందుకు అనుకూల పరిస్థితులు లేవు. నిరంతర రాజకీయ అస్థిరత, ఆర్థిక విధానాల్లో స్పష్టత లేకపోవడం, అనూహ్యంగా మారే పన్నుల విధానం, అధిక వడ్డీ రేట్లు, ఇంధన కొరత, కరెన్సీ అస్థిరత వంటి కారణాలతో ప్రైవేటు కంపెనీలు విస్తరణకు ముందుకు రావడం లేదు. దీనికి తోడు, నిర్మాణ, రియల్ ఎస్టేట్ వంటి రంగాలలో చట్టవిరుద్ధ శక్తులు, మాఫియాల బెదిరింపులు పెరిగిపోయాయని, బిల్డర్ల నుంచి భారీగా డబ్బు వసూలు చేస్తున్నారని అసోసియేషన్ ఆఫ్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ ఆరోపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో పెట్టుబడిదారులు వెనక్కి తగ్గుతున్నారు.

**కుప్పకూలుతున్న పారిశ్రామిక రంగం**

గడిచిన ఆరేళ్లుగా పాకిస్థాన్ పారిశ్రామిక రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. లాహోర్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నివేదిక ప్రకారం, తయారీ రంగంలో ప్రైవేటు పెట్టుబడులు 2019 ఆర్థిక సంవత్సరంలో రూ.706 బిలియన్ల నుంచి 2025 నాటికి రూ.377 బిలియన్లకు, అంటే ఏకంగా 46 శాతం పడిపోయాయి. కొత్త పెట్టుబడులు రాకపోగా, ఉన్న యంత్రాలను ఆధునికీకరించేందుకు కూడా నిధులు లేని దుస్థితి నెలకొంది. బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాలతో పోలిస్తే పాకిస్థాన్‌లో విద్యుత్ ఛార్జీలు అధికంగా ఉండటం కూడా పోటీతత్వాన్ని దెబ్బతీస్తోంది.

ఉద్యోగాలను నేరుగా సృష్టించకపోయినా, వాటి కల్పనకు అవసరమైన స్థిరమైన విధానాలు, చౌక రుణాలు, నిరంతరాయ ఇంధన సరఫరా, శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ మౌలిక సమస్యలను పరిష్కరించకుండా బాధ్యతను ప్రైవేటు రంగంపైకి నెట్టడం వ్యూహం కాదు, అది బాధ్యతారాహిత్యమే అవుతుందని పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ ఆంగ్ల పత్రిక 'డాన్' తన కథనంలో విశ్లేషించింది.

# అమరావతిలో కల్చరల్ సెంటర్... సీఆర్డీఏ సమావేశంలో కీలక నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

చేసి, పర్యాటకులను ఆకర్షించేలా పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు.

**56వ సీఆర్డీఏ అథారిటీ ఆమోదించిన అంశాలు**

అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ 2 ఎకరాల పరిధిలో రూ.103.96 కోట్లతో రీసెర్చ్ సెంటర్

అఖిల భారత సర్వీసు అధికారుల భవనాలకు అదనపు సౌకర్యాల కల్పనకు రూ.109 కోట్ల కేటాయింపు.

శాఖమూరు గ్రామంలో 23 ఎకరాల్లో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భవనాల నిర్మాణం.

హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు తుళ్లూరులో 6 ఎకరాలు కేటాయింపు.

8400 క్యూసెక్కుల కెపాసిటీతో రూ.444 కోట్లతో ఫ్లడ్ పంపింగ్ స్టేషన్ ఏర్పాటు.

ఎల్పీఎస్ జోన్-8లో లే-అవుట్ల అభివృద్ధికి రూ.1358 కోట్లు కేటాయింపు.

202 ఎకరాల భూమి జరీబు లేదా మెట్ట ప్రాంతమా అని నిర్ధారణకు రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు. వ్యవసాయం, ఉద్యానవనం, భూగర్భ జలాలు, రెవెన్యూ, సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కమిటీ ఏర్పాటు.

ఈ సమావేశంలో మంత్రి నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సోనియా, రాహుల్ గాంధీలకు

# ఢిల్లీ హైకోర్టు నోటీసులు

నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నాయకు లు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలతో ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరించింది. ఈ తీర్పును ఈడీ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. దీంతో రాహుల్, సోనియా గాంధీతో పాటు ఈ కేసులోని ఇతరులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపే ఏజేఎల్‌కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించింది. అందుకు బదులుగా ఏజేఎల్ కంపెనీ ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకుంది. అయితే ఈ వ్యవహారంలో సోనియా, రాహుల్, ఇతర కాంగ్రెస్ నేతలు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండేజ్, సుమన్ దూబే తదితరులు మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఏజేఎల్ కంపెనీ ఆస్తులను స్వాధీనం చేసుకున్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన వాటాదారులుగా ఉన్నారు. ఈ సంస్థ కేవలం రూ.50 లక్షలు చెల్లించి ఏజేఎల్‌కు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల విలువైన ఆస్తులు పొందారని ఈడీ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది.

# మాస్కోలో కారు బాంబు దాడి.. రష్యాకు చెందిన కీలక జనరల్ మృతి

- మొదటి పేజి తరువాయి

చెందారు. ఈ విషయాన్ని రష్యా దర్యాప్తు సంస్థ వెల్లడించింది. రష్యా సాయుధ దళాల జనరల్ స్టాఫ్‌కు చెందిన ఆపరేషనల్ ట్రైనింగ్ డైరెక్టర్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ఫనిల్ సర్వరోవ్, బాంబు దాడి ఘటనలో తీవ్ర గాయాలు కావడంతో మరణించినట్లు ఆ సంస్థ తెలిపింది. ఆయన కారు కింద అమర్చిన పరికరం పేలడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. అపార్టుమెంట్ దగ్గర కారు పార్కింగ్ ప్రాంతంలో జరిగిన ఈ దాడి వెనుక ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ హస్తం ఉన్నట్లు రష్యా అధికారులు అనుమానిస్తున్నారు. ఆ దిశగా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

గత మూడేళ్లుగా రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ యుద్ధాన్ని ఆపేందుకు వివిధ దేశాలు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఉద్రిక్తతలు మాత్రం తగ్గడం లేదు. ఇటీవల కాస్పియన్ సముద్రంలోని రష్యా కీలక చమురు క్షేత్రంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులు నిర్వహించింది. ముమ్ముందు మరిన్ని దాడులు చేస్తామని కూడా హెచ్చరించింది.

# నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన మంత్రి కందుల దుర్గేశ్

టాలీవుడ్ కి ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ గుడ్ న్యూస్ చెప్పారు. ఉగాది నాటికి నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా దీనికి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలోనే కీలక సమావేశం నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. తొలుత సినిమాటోగ్రఫీ, హోంశాఖల నేతృత్వంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తామని... ఏపీలో షూటింగులు, సినిమా టికెట్ రేట్లు, హై బడ్జెట్ సినిమాల టికెట్ ధరలపై చర్చిస్తామని చెప్పారు. ఆ సమావేశం అనంతరం సినీ ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తామని, ఆ సమావేశాలకు సంబంధించిన తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఏపీలో షూటింగ్ చేసుకునే సినిమాలకు మరింత ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు.

# ట్రావెల్ వ్లాగర్ స్వాతి రోజాను అభినందించిన పవన్ కల్యాణ్...

- మొదటి పేజి తరువాయి

సాహస యాత్ర వివరాలు అడిగి తెలుసుకుని, భవిష్యత్ ప్రయాణాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. దేశవ్యాప్త పర్యటనలో భాగంగా కొన్ని వారాల క్రితం స్వాతి రోజా శ్రీశైలం సందర్శించారు. ఆ సమయంలో ఆమెకు వసతి, భద్రత పరంగా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ వెంటనే స్పందించి, ఆమెకు శ్రీశైలంతో పాటు తిరుమల, శ్రీకాళహస్తి, విజయవాడ కనకదుర్గ ఆలయాల్లో ప్రత్యేక దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేశారు. విజయవాడలో దుర్గమ్మ దర్శనం పూర్తి చేసుకున్న అనంతరం స్వాతి నేరుగా పవన్ కల్యాణ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీశైలంలో తనకు ఎదురైన అనుభవాలను ఆమె పవన్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బైక్ రైడింగ్, మోటార్ సైకిళ్లపై తనకున్న ఆసక్తిని స్వాతితో పంచుకున్నారు.

## మేక తలలు నరికి, రక్తాభిషేకాలు

# చేయిస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు పెట్టిస్తున్నారని విమర్శించారు. మేక తలలు నరికి, రక్తాభిషేకాలు చేయిస్తూ వారిలో నేర ప్రవృత్తిని పెంపొందిస్తున్నారని దుయ్యబట్టారు. రౌడీ మూకలను కంట్రోల్ చేయడం, శాంతిభద్రతలను కాపాడటం పోలీసులకు సవాలుగా మారిందని అన్నారు. వైద్య కళాశాలల పీపీపీ విధానంలో భాగస్వాములైన వారిని అరెస్ట్ చేస్తామని జగన్ వార్నింగ్ ఇవ్వడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లోనే వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారని, వచ్చే ఎన్నికల్లో కూడా మరోసారి బుద్ధి చెబుతారని అన్నారు.

రాష్ట్రాన్ని గంజాయి రహితంగా మార్చేందుకు ఈగల్ టీమ్ ను ఏర్పాటు చేశామని అనిత చెప్పారు. గంజాయి సాగును జీరోకు తీసుకొచ్చామని తెలిపారు. గంజాయి రవాణా చేసేవారిని పట్టుకుని కేసులు పెడుతున్నామని చెప్పారు. వైసీపీ నాయకులపై తాము కక్ష పెట్టుకోలేదని... కక్షసాధింపులకు పాల్పడితే వైసీపీ నాయకులు రోడ్లపై తిరుగుతారా? అని ప్రశ్నించారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# పల్లంకుర్రు లో మూడు పంచాయతీలపై రగడ



**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 22:**కాట్రేనికోన మండల పరిధిలో పల్లంకుర్రు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏకపక్ష నిర్ణయలతో సెక్రటరీ రామారావు వ్యవహరించడం చాలా దారుణమని సర్పంచ్ నాతి అలివేలు ఆరోపించారు. సోమవారం ఆమె స్వగృహంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో పంచాయతీ విభజన సమావేశంలో కార్యదర్శి రామారావు అధికార పార్టీకి కొమ్ము కాస్తూ తప్పుడు తేదీలలో తీర్మానం చేస్తున్నారని ఆమె ఆరోపణలు చేశారు.సర్పంచ్ అందుబాటులో ఉండగానే కనీసం సమాచారం ఇవ్వకుండా ఉప సర్పంచ్ అధ్యక్షతన సమావేశం జరిపినట్లు తీర్మానం చేసినట్లు అధికారులకు సమాచారం ఇవ్వడం చాలా దారుణం అని ఆమె ఆరోపించారు. పూర్తి వివరాలతో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ నాతి సత్యనారాయణ, వార్డు మెంబెర్స్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పురుగుమందు కొంటేనే యూరియా..

**మన గ్రోమోర్ నిర్వాకం ఆవేదన చెందుతున్న రైతులు**



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 22:** పురుగుమందు కొంటేనే యూరియా ఇస్తామంటున్నారు. లేదంటే పొమ్మంటున్నారు యూరియా కోసం రోజుల తరబడి తిప్పుతున్నారు. అవసరంలేని పురుగు మందులు తీసుకొని మేమేం చేస్తాం అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీతానగరం మండలంలోని మన గ్రోమోర్ కూ యూరియా కోసం గత కొన్ని రోజుల క్రితం అగ్రికల్చర్ వీఏఏలు ఇచ్చిన రసీదులు పట్టుకుని వెళ్లిన అక్కడ ఉన్న సిబ్బంది యూరియా లేదు గీరియా లేదు పొండి అంటూ రైతులపై దురుచుగా ప్రవర్తిస్తున్నారని రైతుల నుండి ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఒకవేళ యూరియా కావాలంటే పురుగుమందు గానీ వేరొక వస్తువు గాని తీసుకోవాలని కొర్రి పెడుతున్నారని రైతులు అంటున్నారు. ఇటీవల రైతులు గ్రోమోర్లో సుమారు మూడు వేల రూపాయల నుండి ఐదువేలరూపాయల విలువచేసే మందులు కొనుగోలు చేశామని రైతులు తెలిపిన తీరా యూరియా కోసం వస్తే పురుగుమందులు కొంటేనే యూరియా ఇస్తామని సిబ్బంది చెబుతున్నారని రైతులకు అవసరం లేకుండా పురుగుమందు కొనాలంటే ఆర్థిక భారం పెరుగుతుందని అవసరం లేని పురుగుమందు తాగి చావమంటూరా అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రైవేట్ షాపులకు వెళ్లి అడిగితే యూరియా బస్తా రూ. 350 నుండి 400 చెబుతున్నారని అన్నదాతలు అంటున్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు విజిలెన్స్ అధికారులు ప్రైవేట్ షాపులపై తనిఖీలు చేయాలని రైతులకు న్యాయం చేయాలని ప్రైవేట్ షాపులు యాజమాన్యులు అధిక ధరలకు యూరియా విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

# సాటివారిని ప్రేమించడమే యేసు క్రీస్తు తత్వం.

**క్రిస్మస్ వేడుకలో మంత్రి వాసంశెట్టి సుభాష్**



**కె గంగవరం పెన్ పవర్ డిసెంబర్ 22:** నీవలే నీ పొరుగు వారిని ప్రేమించు అని బోధించిన యేసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం కే గంగవరం మండలం కోట గ్రామంలో పి ఈ పి ఫెలోషిప్ ఐక్య గ్రాండ్ క్రిస్మస్ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యేసుక్రీస్తు చూపించిన ప్రేమ, కరుణ, దయ, శాంతి ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో జరుపుకునే క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని పేదవారికి వృద్ధులకు, వితంతులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ సభ్యులు, పెద్ద సంఖ్యలో క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృత కార్యక్రమాలు అలవించాయి.

# పీజీఆర్ఎస్‌కు 556 అర్జీలు

**అధిక ప్రాధాన్యతతో సకాలంలో పరిష్కరించాలి: జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**



**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 22:**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందిన అర్జీలను అధిక ప్రాధాన్యతనిస్తూ సకాలంలో పరిష్కరించాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు.సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించగా, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డీఆర్ఓ జె. వెంకటరావు, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్. శ్రీధర్, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి. రత్నమణి, సీపీవో పీ. త్రినాథ్ తదితర అధికారులు హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బియ్యం కార్డు మంజూరు, కార్డులలో పేర్ల మార్పులు, చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాల ఆన్‌లైన్ నమోదు, రీ%-%సర్వే, ఆక్రమణల తొలగింపు, డ్రైన్లు%-%కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, అన్నదాత సుఖీభవ పథకం తదితర అంశాలపై మొత్తం 556 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సమగ్రమైన విచారణ చేపట్టి నిర్ణీత గడువులో తప్పనిసరిగా పరిష్కారం అందించాలని ఆదేశించారు.అర్జీదారులు తమ అర్జీల స్థితిని తెలుసుకునేందుకు 1100 నెంబరుకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. అలాగే పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరు కాలేని వారు తమ అర్జీలను %వీవవనిశీఖఎ.ఖజూ.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని జేసీ అపూర్వ భరత్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వాసంశెట్టి సుభాష్ ఔదార్యం



బ్రెయిన్ ట్యూమర్ బాధిత మహిళకు రూ.15 వేల ఆర్థిక సాయం

**కాజులూరు, పెన్ పవర్, డిసెంబర్ 22:**బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్న మహిళకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం రూ.15 వేల ఆర్థిక సహాయం అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.కాజులూరు మండలం ఐతపూడి గ్రామానికి చెందిన మందపల్లి భవాని బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతుండగా, ఆమె భర్త రోజువారి కూలీగా పనిచేస్తూ పేద కుటుంబ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారు. భవాని ఆరోగ్య, ఆర్థిక పరిస్థితిని స్థానిక నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు.ఆమె పరిస్థితిని తెలుసుకున్న మంత్రి సుభాష్ వెంటనే స్పందించి రూ.15 వేల చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు. మెరుగైన వైద్య సహాయం పొంది త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మహిళకు ఆర్థిక సహాయం చేయడంపై పెనుమళ్ళ పీఏసీఎస్ అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావు, సర్పంచ్ పెద్దిరెడ్డి చంద్రరావు, టీడీపీ గ్రామ అధ్యక్షులు చౌదర్ల వీరన్న, మాజీ ఎంపీటీసీలు పెద్దిరెడ్డి శ్రీనివాస్,రాయుడు సూర్యనారాయణ, పాలిక శ్రీనుబాబు, రాయుడు విజయ్ కుమార్‌తో పాటు పలువురు కూటమి నాయకులు, స్థానిక ప్రజలు మంత్రి సుభాష్‌ను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి:



**జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**

**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 22:**వినియోగదారుల హక్కులను కాపాడటంతో పాటు వినియోగ దారుల సమస్యలను సమర్థ వంతంగా పరిష్కరించేందుకు రూపొందించిన వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పిలుపునిచ్చారు.సోమవారం కాకినాడ పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా పౌరసరఫరాల శాఖ,పాఠశాల విద్యా శాఖ,జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి జాతీయ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగ దారుల కమిషన్ చైర్మన్ వసంత కుమార్, నంబర్ సూచి, డీఈవో పి. రమేష్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, ఇతర అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెమొంటోలు అందజేశారు. అలాగే పౌరసర ఫరాలు, తూనికలు– కొలతలు,ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ,1986లో వినియోగ దారుల రక్షణ చట్టం అమల్లోకి వచ్చిందని, అప్పటి నుంచి ప్రతి సంవత్సరం డిసెంబర్ 24న జాతీయ వినియోగదారులదినోత్సవాన్నిజరుపుకుంటున్నామని తెలిపారు. నాణ్యతలేని, కల్తీ చేసిన ఆహార పదార్థాల వినియోగం వల్ల ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటు న్నారని, ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధులు పెరుగుతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని అరికట్టేందుకు వినియోగ దారుల హక్కులు,రక్షణ చట్టాలపై అవగాహన అవసరమని స్పష్టం చేశారు.జిల్లా వినియోగ దారుల కమిషన్ చైర్మన్ వసంత కుమార్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే వినియోగదారుల హక్కులపై అవగాహన పెంపొందించు కోవాలని, నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసే సమయంలో నాణ్యతా ప్రమాణాలు, కల్తీని జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు.జిల్లా పౌరసరఫరాధికారి ఆర్.ఎస్.ఎస్. సత్యనారాయణ రాజు మాట్లాడుతూ, జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 18 నుంచి జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా తూనికలు%-%కొలతల శాఖ డిప్యూటీ కంట్రోలర్ జనార్దన్ రావు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జీఏడీ నందాజీ, ఎఫ్ఎస్ఓ సుబ్బారావు, సెట్రాజ్ సీఈవో కేవీఎస్ కాశీ విశ్వేశ్వర రావు, వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రతినిధి బి.శివమూర్తి,ఇతర శాఖల అధికారులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,వివిధ పాఠశాలలు %-%కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగునికి మంత్రి సుభాష్ రూ.10 వేల ఆర్థిక సహాయం



**రామచంద్రపురం, పెన్ పవర్,డిసెంబర్ 22:** అనారోగ్యం, అంగవైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగుడు తోట వెంకటేష్‌కు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి ఆపన్నహస్తం అందించారు.ద్రాక్షారామం గ్రామానికి చెందిన తోట వెంకటేష్ నిరుపేద కుటుంబానికి చెందినవాడిగా, అంగ వైకల్యంతో జీవన భారం మోయలేని పరిస్థితుల్లో ఉన్నాడు. తన పరిస్థితిని వివరించి సహాయం చేయాలని సోమవారం అన్నయ్యపేటలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సుభాష్‌ను కలిసి విన్నవించుకున్నాడు.వెంటనే స్పందించిన మంత్రి సుభాష్ రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేసి మానవతా దృక్పథాన్ని చాటారు. అదేవిధంగా వికలాంగుల పింఛను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.మంత్రి సుభాష్ చూపిన దయాగుణానికి స్థానికులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నా క్యాంటీన్ లో అన్నదానం

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** స్థానిక ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగున్నర సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ వారం దాత కాట్రావులపల్లి గ్రామానికి చెందిన సుంకర రమాదేవి జ్ఞాపకార్థం వారి భర్త మాజీ సర్పంచ్ సీతారామయ్య ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, హైదరాబాద్ నుండి సూర్య ఉపాసకులు విక్రమాదిత్య హాజరై పేదలకు అన్నదానం చేశారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఎన్టీఆర్ ఫోటో ఎగ్జిబిషన్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తో కలిసి విక్రమాదిత్య తిలకించారు. ఈ సందర్భంగా విక్రమాదిత్య మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా ఒక మహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు. ఎన్టీఆర్ పేదవారి ఆకలితో ఉండకూడదని కోరుకునే వారు అని వారి ఆకాంక్షను ఇక్కడ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, వారి అనుచర గణం, పాలచర్ల నాగేంద్ర చౌదరి వీరందరూ కలిసి ఉచిత భోజనం ప్రతి సోమవారం 500 మందికి ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తున్న వీరందరినీ అభినందించవలసిన విషయం అని అన్నం పరబ్రహ్మ స్వరూపం అది ఆకలితో ఉన్న అందరికీ అందించాలి అనే కార్యక్రమం తీసుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఒక గొప్ప వ్యక్తిత్వం గల



వ్యక్తిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, సుంకవిల్లి రాజు, బోండా రాజేష్, ఎండి కాజా, సాంబతుల చంద్రశేఖర్, నాగిరెడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "జాతీయ గణిత దినోత్సవ వేడుకలు




**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్ ,22:** స్థానిక సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల మ్యాథ్మేటిక్స్ క్లబ్ వారు
సోమవారం న గణిత శాస్త్ర పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవ%శీ% సందర్భంగా తమ కళాశాల విద్యార్థులకు వివిధ అంశాల పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు నిర్వహించి వారిలో ప్రతిభకనపరచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారని కళాశాల చైర్మన్ డాఎ పరుచూరి కృషా?రావు తెలియచేశారు .
ఈ కార్యక్రమంలో శ్రీ ఎమ్.వి. హరనాధ్ బాబు (డైరెక్టర్), శ్రీ ఎమ్. సతీష్, వైస్ (ప్రెసిడెంట్), డాఎ కె. సత్యనారాయణ (డైరెక్టర్ ఆకాడామిక్స్), డా? జి. నరేష్ (ప్రిన్సిపాల్), వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు మరియు క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు.

## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో గణిత అధ్యాపకులు ఝాన్సి దేవి గారు డాక్టర్ శ్రీనివాస రామానుజన్ 138వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట అంబేద్కర్ గురుకులం నుండి గణిత ఆధ్యాపకులు బి.సత్యనారాయణ, గౌరవ అతిథిగా డాక్టర్ వి.పాపయ్య శాస్త్రి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలతో అంజలి ఘటించారు. ప్రిన్సిపాల్ చెన్నారావు మాట్లాడుతూ విద్యార్థులు గణితాన్ని కేవలం ఒక విద్యా విషయంగా కాకుండా జీవన నైపుణ్యంగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్. బాలరాజు, ఐ. క్యూ.ఏ. సి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.వి. సత్యా నారాయణ, ఆధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనార్ధనస్వామి ఆలయానికి పోటెత్తిన యాత్రికులు.




**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 22:** నారద ప్రతిష్టిత నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయానికి వివిధ ప్రదేశాల నుంచి యాత్రికులు పోటెత్తారు. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన జనాలతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలందరికీ ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈఓ బి.నరేంద్ర కుమార్ ప్రత్యేక ఏర్పాట్లు చేసి దర్శనాలు కల్పించారు. ఆలయ అర్చకులు స్వామివారి దర్శనానంతరం వారందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ వైశిష్ట్యాన్ని, క్షేత్ర మహిమను వారికి వివరించారు.

# పేదలకు భరోసాగా సీఎం సహాయనిధి

- రావులపాలెంలో రూ.37.73 లక్షల చెక్కుల పంపిణీ
- యువ నాయకుడు బండారు సంజీవ్

**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 22:** అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులకు సతమతమవుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పెద్ద దిక్కుగా మారిందని యువనాయకులు బండారు సంజీవ్ అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి కూడా హాజరయ్యారు.
ఈ సందర్భంగా 30 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.37,73,948ల విలువైన సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు మండలాలకు చెందిన పేదలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఈ సహాయం అందింది. వైద్య ఖర్చుల భారం తలకిందులు కాకుండా ప్రభుత్వం బాధ్యతగా ఆర్థిక సాయం అందిస్తోందని నేతలు



తెలిపారు.
ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్న బండారు సంజీవ్, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు తక్షణ సహాయం అందుతుందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదిస్తే అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# బాల్ వివాహ్ ముక్త్ భారత్ పై అవగాహన సదస్సు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా జగ్గంపేట ప్రాజెక్ట్ పరిధిలో జగ్గంపేట హైస్కూల్ లో సీడీపీఓ, మండల న్యాయ సేవాధికార సంస్థ సోమవారం హెడమాస్టర్ ఇంచార్జి మూర్తి అధ్యక్షతన బాల్య వివాహ ముక్త భారత్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ పూరి?మ మాట్లాడుతూ బాల్య వివాహ రహిత దేశంగా భారత దేశాన్ని తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలను విద్యా రంగ సంస్థలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహించిన మరియు సహకరించిన పోక్సో చట్టం ప్రకారం కూడా చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. బాలల విద్య మరియు భద్రత కోసం ప్రతీ పౌరుడు గళాన్ని వినిపించాలని మరియు బాల్య వివాహ ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇవ్వాలని అన్నారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ మరియు మానవ హారం చేపట్టారు. ఈ కార్యక్రమములో డిసిపియు కౌన్సలర్ దుర్గారాణి, సూపరవైజర్ సునీత, అంగన్వాడీ టీచర్లు పారాలీగల్ అప్పలకొండ, లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు మూర్తి, చక్రవర్తి ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు విజయలక్ష్మి, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీలో చేరలేదనే తనపై వ్యక్తిగత ఆరోపణలు

- మాజీ ఎంపీ భరత్ విమర్శలకు కొయ్యల రమణ కౌంటర్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 22:** తనపై కార్పొరేటర్‌గా పోటీ చేసి గెలిచే సత్తా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్‌కు ఉందా అని శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొయ్యల రమణ సవాల్ విసిరారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీలో చేరలేదనే దుగ్ధ తో తనను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకొని భరత్ అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. స్థానిక క్వారీ సెంటర్ బీఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను పేకాట క్లబ్బులు నిర్వహించి ఉంటే అతను ఎంపీగా ఉన్న ఐదేళ్లలో తనపై ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు. పేకాట, కోడి పందాలు ఆడిస్తున్నట్టు అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. మాజీ ఎంపీ భరత్ రామ్ తనను వైసిపిలోకి రావాలని ఆహ్వానించడం, రెండు సార్లు మిథున్ రెడ్డి దగ్గరకు తీసుకెళ్ల తీసుకువెళ్లారని, అయితే తాను ఆ పార్టీలో చేరలేదన్నారు. తనపై ఎక్కడ పోలీస్ కేసులు లేవని, వైసిపిలో చేర లేదని తనను చాలా ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. కానీ ఎన్ని ఇబ్బందు లొచ్చినా ఆదిరెడ్డి కుటుంబంతోనే ఉంటానని చెప్పానని దాంతో కక్షగట్టి తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. మంత్రి లోకేష్ పర్యటన ముందు తనను లక్ష్యంగా చేసుకొని ప్రజల్లో కించపరచడం వెనక కుట్ర ఉందన్నారు. మంత్రి లోకేష్ పర్యటనలో క్వారీ ఏరియాకు చెందిన 5 వార్డుల నుంచి మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో రావడం ఓర్వ లేక పోతున్నారని విమర్శించారు. నగరంలో గత ఐదేళ్లు భరత్ చేసిన అభివృద్ధి ఏమిటని, చేసిన పనులన్నీ నాణ్యత లేకుండా కమిషన్ కోసం కక్కుర్తి పడి చేసినవేనని విమర్శించారు. క్వారీ ఏరియాలో ఒక్క రూపాయి పని జరగలేదని, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు వచ్చాక రూ.10 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. వ్యక్తిగతంగా విమర్శించాలంటే తాను కూడా చాలా విషయాలు భరత్ కోసం ప్రస్తావించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ప్రతిసారి భరత్ మాట్లాడితే ఈవీఎం ఎమ్మెల్యే అంటున్నారని, మరి 2024 లో జగన్ తో సహా ఆ పార్టీ 11 మంది ఎమ్మెల్యేలు ఎలా గెలిచారని, 2019 ఎన్నికల్లో వైకాపాకు 151 సీట్లు వచ్చాయంటే ఈవీఎం ల వలనే గెలిచారు కదా అని కొయ్యల రమణ ప్రశ్నించారు. తమ 45వ డివిజన్‌లో ఇద్దరం పోటీచేద్దామని, ఎవరు గెలుస్తారో చూద్దామని ఆయన సవాల్ చేశారు. ఆర్యాపురం బ్యాంకు డైరెక్టర్ తురకల నిర్మల మాట్లాడుతూ, అభివృద్ధి పేరుతో భరత్ చేసినదేమిటో నగర ప్రజల అందరికీ తెల్సిందేనని అన్నారు. కూటమి హయాంలో చేస్తున్న అభివృద్ధిని చూడలేక ఎమ్మెల్యే వాసు మీద, ఆయన అనుచరులమీద తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. క్వారీ ఏరియా వాళ్లకు ఆవలో ఇచ్చిన పట్టాలు ఎందుకు పనికిరావని, కొత్తగా ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు పెట్టుకోవడానికి వీలులేకుండా మహిళలు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. బేసరి చిన్ని మాట్లాడుతూ వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి విమర్శలు చేస్తే, తాము కూడా వ్యక్తిగతాలు చెప్పగలమని అన్నారు. విమర్శించే ముందు వైసీపీ వాళ్లు వారు తప్పులేమిటో ముందుగా తెలుసుకో వాలన్నారు. ఈ మీడియా సమావేశంలో స్థానిక టీడీపీ నాయకులు కేబుల్ మురళి, సందక లక్ష్మణరావు, కానేటి ప్రభుదాస్, బూరా కల్పన, పలివెల నవీన్ బాబు, బంగారు తాతారావు, ప్రభాకర్, ఏసురత్నం, పెద్దిబాబు, దేవాన రాజా, టైలర్ రాజు, బాలు, విజ్జన సుధాకర్, పల్లా ప్రకాష్, ఫొటో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షలు ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం వెలికి తీయవచ్చు

- టీడీపీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్




**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** పరీక్షలు ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చని టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. ఈ నెల 14న జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థలలో నిర్వహించిన ట్రై ఇట్ పరీక్షలలో విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ హాజరై విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణాన్ని ట్రై ఇట్ ప్రతిభ పరీక్ష ద్వారా వెలికి తీయడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుల కృషి వల్ల విద్యార్థులు ఉన్నత స్థాయి కి చేరుకోగలరని తెలిపారు. శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు మాట్లాడుతూ 7 మండలాల నుండి 30 ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో 3వ తరగతి నుండి 10 తరగతి వరకు 1200 విద్యార్థులు ట్రై ఇట్ పరీక్ష రాశారన్నారు. 10 వ తరగతి నుండి కాండ్రేగుల హైస్కూల్ విద్యార్థి ద్వారపూడి సన్యాసి రాజు కి ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి యర్రవరం శ్రీ సూర్య హైస్కూల్ విద్యార్థిని రామిశెట్టి జాహ్నవి దుర్గా సీతా దేవి రూ.5 వేలు, సబ్ జూనియర్స్ ప్రథమ బహుమతి పెద్దాపురం నవోదయ విద్యార్థి ఉప్పల సత్య అభిరామ్ రూ.5 వేలు, జగ్గంపేట శ్రీ చైతన్య విద్యార్థి దిమ్మల నిక్కి సాత్విక్ ద్వితీయ బహుమతి రూ.3 వేలు, సబ్ జూనియర్స్ ప్రథమ బహుమతి జగ్గంపేట భాష్యం స్కూల్ విద్యార్థి బియ్యంపల్లి నిహాస్ కుమార్ రూ.5 వేలు, ద్వితీయ బహుమతి శ్రీ చైతన్య విద్యార్థి ధారా మాధురి రూ.3 వేలు విజేతలుగా నిలిచారని నాగబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట టీడీపీ మండల అధ్యక్షులు జీను మణిబాబు, డైరెక్టర్ తుమ్మల శ్వేత, నాయకులు లలితబాబు, జగన్, వాసు, సత్యనారాయణ, కాలేజ్ ప్రిన్సిపాల్ కె.అభి, స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, అరుణ దేవి, ఇంచార్జీ కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, మహేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్షలు ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం వెలికి తీయవచ్చు

- టీడీపీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** పరీక్షలు ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చని టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. ఈ నెల 14న జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థలలో నిర్వహించిన ట్రై ఇట్ పరీక్షలలో విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ హాజరై విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణాన్ని ట్రై ఇట్ ప్రతిభ పరీక్ష ద్వారా వెలికి తీయడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుల కృషి వల్ల విద్యార్థులు ఉన్నత స్థాయి కి చేరుకోగలరని తెలిపారు. శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు మాట్లాడుతూ 7 మండలాల నుండి 30 ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో 3వ తరగతి నుండి 10 తరగతి వరకు 1200 విద్యార్థులు ట్రై ఇట్ పరీక్ష రాశారన్నారు. 10 వ తరగతి నుండి కాండ్రేగుల హైస్కూల్ విద్యార్థి ద్వారపూడి సన్యాసి రాజు కి ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి యర్రవరం శ్రీ సూర్య హైస్కూల్ విద్యార్థిని రామిశెట్టి జాహ్నవి దుర్గా సీతా దేవి రూ.5 వేలు, సబ్ జూనియర్స్ ప్రథమ బహుమతి పెద్దాపురం నవోదయ విద్యార్థి ఉప్పల సత్య అభిరామ్ రూ.5 వేలు, జగ్గంపేట శ్రీ చైతన్య విద్యార్థి దిమ్మల నిక్కి సాత్విక్ ద్వితీయ బహుమతి రూ.3 వేలు, సబ్ జూనియర్స్ ప్రథమ బహుమతి జగ్గంపేట భాష్యం స్కూల్ విద్యార్థి బియ్యంపల్లి నిహాస్ కుమార్ రూ.5 వేలు, ద్వితీయ బహుమతి శ్రీ చైతన్య విద్యార్థి ధారా మాధురి రూ.3 వేలు విజేతలుగా నిలిచారని నాగబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట టీడీపీ మండల అధ్యక్షులు జీను మణిబాబు, డైరెక్టర్ తుమ్మల శ్వేత, నాయకులు లలితబాబు, జగన్, వాసు, సత్యనారాయణ, కాలేజ్ ప్రిన్సిపాల్ కె.అభి, స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, అరుణ దేవి, ఇంచార్జీ కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, మహేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బావరంలో హిందూ సమ్మేళనం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** జగ్గంపేట మండలం బావారం గ్రామంలో దుర్గమ్మ గుడి వద్ద నరేంద్రపట్నం ఉపమండలం హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యోగి సిద్ధరామయ్య, విశిష్ట అతిథిగా భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ముఖ్య వక్తగా డాక్టర్ తిరుపతిరావు హాజరయ్యారు. గడప లోపల కులం, గడప దాటితే హిందువులం అనే నినాదంతో ఈ హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. సనాతన ధర్మం, గోసంరక్షణ, హిందూ సంస్కృతి సంప్రదాయం కాపాడటమే లక్ష్యంగా హిందువులందరూ పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ భగవద్గీత, ఇతిహాసాలను చదవాలని పాలచర్ల నాగేంద్ర చౌదరి పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందువులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "మెషిన్ లెర్నింగ్ ఫర్ డేటా-డ్రైవెన్ అప్లికేషన్స్" అనే అంశం పై రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహణ




**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 22:**స్థానిక ఇంజనీరింగ్ కళాశాల డేటా సైన్స్ విభాగం సొసైటీ ఫర్ డేటా సైన్స్ స్టూడెంట్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో బి.టెక్ ద్వితీయ సంవత్సరం డేటా సైన్స్ విద్యార్థినీ, విద్యార్థులకు వీ/o రేవంత్, సాఫ్టవేర్ సొల్యూషన్స్, హైదరాబాద్ వారి సహకారంతో డిసెంబర్ 22 మరియు 23 వ తేదీలలో "మెషిన్ లెర్నింగ్ ఫర్ డేటా-డ్రైవెన్ అప్లికేషన్స్" అనే అంశం పై రెండు రోజులపాటు ఎక్స్పర్ట్ వర్క్షాప్ నిర్వహిస్తున్నామని కళాశాల చైర్మన్ డా? పరుచూరి క ృష్ణ?రావు తెలియజేసారు.

ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, తమ ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఇటువంట నూతన టెక్నాలజీల గురంచి విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా వారిని భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే మంచి ఇంజనీర్లుగా తయారు చేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా సాగి అశ్వని ప్రియా, %సూశ్రీ% ఇంజనీర్ మరియు మనుకొండ మేఘన, జూనియర్ డేటా ఎసలిస్ట్ లు విచ్చేసారు. వారు మెషిన్ లెర్నింగ్ ఫర్ డేటా డ్రైవెన్ అప్లికేషన్స్ అనే అంశం యొక్క ఉపయోగాలను వివరిస్తూ, మెషిన్ లెర్నింగ్ అనేది డేటాను విశ్లేషించి, డేటాలో ఉన్న నమూనాలు మరియు సంబంధాలను గుర్తించి, స్వయంగా నిర?యాలు తీసుకోవడానికి ఎలా సహాయపడుతుందో వివరించారు. ఇది విద్య, వైద్యం, వ్యాపారం మరియు బ్యాంకింగ్ వంటి వివిధ రంగాలలో విస్తారంగా ఉ పయోగపడుతుందని తెలియచేసారు. డేటా ఆధారిత అనువర్తనాల్లో మెషిన్ లెర్నింగ్ ఉపయోగించడం వల్ల వేగవంతమైన, ఖచ్చితమైన నిర?యాలు తీసుకోవడానికి ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో డేటా సైన్స్ విభాగాదిపతి శ్రీ ఎం.వి. రాజేష్ మాట్లాడుతూ, ఇటువంటి వర్క్ షాప్ నిర్వహించుకునే అవకాశం కలిపించిన ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల వారికి తమ క ృతజ్ఞతలు తెలియజేస్తూ, రిసోర్స్ పర్సన్స్కి తమ అభినందనలు తెలియచేసారు.

ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం. వి. హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డాఎం కె.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా? జి.నరేష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల పరిరక్షణకు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

* జాయింట్ కలెక్టర్ వై. మేఘూ స్వరూప్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 22:** వినియోగదారుల హక్కుల పరిరక్షణకు వినియోగ దారుల రక్షణ చట్టం-2019 ఎంతో కీలకమని ఇంచార్జి జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ వై. మేఘూ స్వరూప్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ వినియోగదారుల దినోత్సవం - 2025 సందరరేగా వినియోగదారుల అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గోడప్రతులను తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘూ స్వరూప్ సోమవారం ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందరరేగా వై మేఘూ స్వరూప్ మాట్లాడుతూ, ఉత్పత్తి బాధ్యత కింద తయారీదారులు, పంపిణీదారులు, అమ్మకందారులు ఉత్పత్తుల నాణ్యత, భద్రతకు పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. తప్పుదోవ పట్టించే ప్రకటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకు రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు జరిమానా, 2 నుంచి 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. కేంద్ర వినియోగదారుల రక్షణ అథారిటీ ద్వారా అన్యాయ వ్యాపార పద్ధతులు, మోసపూరిత ప్రకటనలపై దర్యాప్తు చేసి చర్యలు చేపడతామని తెలిపారు. లోక్ అదాలత్ తరహాలో మధ్యవర్తిత్వం ద్వారా తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో కేసుల పరిష్కారం సాధ్యమవు తుందన్నారు. వస్తువును ఎక్కడ కొనుగోలు చేసినా, వినియోగదారులు తమ నివాస జిల్లాలోనే ఫిర్యాదు చేసుకునే సౌకర్యం కల్పించారని, రూ.5 లక్షల లోపు విలువ గల కేసులకు జిల్లా కమిషన్‌లో ఎలాంటి ఫీజు అవసరం లేదని వివరించారు. ఇ-కామర్స్ లావాదేవీలను కూడా చట్ట పరిధిలోకి తీసుకువచ్చినట్లు పేర్కొంటూ, నకిలీ లేదా కల్తీ వస్తువుల విక్రయాలపై భారీ జరిమానాలు విధిస్తామని తెలిపారు. ఉత్పత్తి లేదా సేవల వల్ల శారీరక నష్టం జరిగితే తప్పనిసరిగా సరైన పరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు.రాష్ట్ర, జిల్లా వినియోగదారుల కమిషన్లను మరింత శక్తివంతం చేయడం ద్వారా ఫిర్యాదులకు సత్వర పరిష్కారం లభిస్తుందని జేసి వై మేఘూ స్వరూప్ తెలియ చేశారు. ఈ-జాగ ృతి పోర్టల్ ద్వారా ఇంటి నుంచే ఆన్లైన్‌లో ఫిర్యాదు దాఖలు చేసుకునే అవకాశం ఉందన్నారు. వీడియో కాన్ఫరేన్స్ ద్వారా విచారణకు హాజరయ్యే సౌకర్యం వల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు.

వినియోగదారునిగా హక్కులను తెలుసుకోనీ బాధ్యతగా వ్యవహరించా లని డి ఎస్ వో వి పార్వతి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, జిల్లా పౌర సరఫరాల అధికారి వి. పార్వతి, ఎస్‌డీసీలు కె. భాస్కర్ రెడ్డి, ఎం.ఆర్.ఆర్. ప్రేమ్ కుమార్, వి. భాగ్యవతి, సీపీవో ఎల్. అప్పలకొండ, ఇంచార్జి డిడిఓ పి. వీణాదేవి, డీఎస్పీ విద్య తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మూరు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు గ్రైండర్, మిక్సీ వితరణ

* హౌసింగ్ పీడీ నాతి బుజ్జి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 22:**సామాజిక బాధ్యతలో భాగంగా గిరిజన విద్యార్థుల సంక్షేమానికి సహకరించడం ప్రతి ప్రభుత్వ అధికారి కర్తవ్యమని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాతి బుజ్జి పేర్కొన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల అవసరాలను గుర్తించి, రూ.12,000 విలువ చేసే గ్రైండర్ మిక్సీని సోమవారం ఆమె విరాళంగా అందజేశారు.ఈ సందరరేగా విద్యార్థినులతో ముచ్చటించిన హౌసింగ్ పిడి నాతి బుజ్జి ముస్తాబు కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. పరిశుభ్రత ఉంటే ఆరోగ్యం ఉంటుందని, ఆరోగ్యం ఉంటే ఆయుష్షు పెరుగుతుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అనంతరం 10వ తరగతి విద్యార్థినులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పరీక్షల సమయంలో వచ్చే ఒత్తిడిని అధిగమించాల్సిన అవసరాన్ని వివరించారు. సమయాన్ని వ ృథా చేయకుండా, ప్రతిరోజూఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినడంతో పాటు పునశ్చరణ చేసుకుంటే జ్ఞాపకశక్తి పెరుగుతుందని, మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులను ప్రోత్సహించారు.గ్రైండర్ మిక్సీ వితరణ చేసినందుకు విద్యార్థినులు, పాఠశాల యాజమాన్యం, జిల్లా అధికారి జ్యోతి తదితరులు హౌసింగ్ పీడీ శ్రీమతి నాతి బుజ్జిని సత్కరించి క ృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ విద్యాధికారి కె.ఎన్. జ్యోతి, పాఠశాలప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రయ ఫౌండేషన్ కు లక్ష ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం



**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 22:**ఆశ్రయ ఫౌండేషన్లోని క్యాన్సర్ బాధితుల సహాయార్థం తాళ్లపూడి మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థులు, యాజమాన్యం లక్ష ఐదు వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆశ్రయ ఫౌండేషన్ నిర్వాహకులు విజయకుమార్, పల్లవి లకు నగదు అందజేశారు. కరస్పాండెంట్ వి.వి.అనీష్ మాట్లాడుతూ బాల్య దశ నుంచే విద్యార్థులలో ఇతరులకు సహాయం చేయడం అలవాటు చేయడం చాలా మంచిదని తెలిపారు. 2025-2026 పదవ తరగతి విద్యార్థులు ప్రతేక్య సహకారం అందించారు. ఆశ్రయ ఫౌండేషన్ వారు విద్యార్థులకు సర్టిఫికెట్ అందచేశారు. ఈ కార్యక్రమములో మల్లిన ప్రవీణ్ కుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ పీజీఆర్ ఎస్ లో 240 అర్జీలు స్వీకరణ



జాయింట్ కలెక్టర్ వై మేఘూ స్వరూప్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 22:**ప్రజా సమస్యలను ఆర్థిక సంబంధిత పిర్యాదులు, ఆర్థికేతర పిర్యాదులుగా విభజించడం జరిగిందని, గ్రీవెన్స్‌లో అందే ప్రతి అర్జీని నిర్దేశిత ఎస్ ఎల్ ఏ గడువును మించకుండా పరిష్కరించాల్సిందే నని ఇంచార్జి జిల్లా కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్ వై మేఘూ స్వరూప్ స్పష్టం చేశారు.సోమవారం కలెక్టరేట్ పిజి ఆర్ ఎస్ హాల్ లో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది.

ఈ సందరరేగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘూ స్వరూప్ మాట్లాడుతూ,

ఆర్థిక సంబంధిత పిర్యాదుల పరిష్కారంలో కొంత ఆలస్యం జరిగిన పర్వాలేదని, అయితే ఆర్థికేతర పిర్యాదులు మాత్రం తప్పనిసరిగా ఎస్ ఎల్ ఏ గడువులోపే పరిష్కరించాలి అని అధికారులను ఆదేశించారు. పోలీస్, ఏపీ ఈపీడీసీఎల్, రెవెన్యూ, సర్వే, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, రిజిస్ట్రేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్, పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్, ఐసిడిఎస్ శాఖల్లో ఎస్ ఎల్ ఏ గడువును మించి పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్స్‌ల పై సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. ఎండార్స్‌మెంట్‌ను స్పష్టంగా, సరైన విధంగా ఇవ్వాలని, సమస్యను పూర్తిగా అధ్యయనం చేసి క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల హెచ్‌ఓడీలు ప్రత్యేక ద ృష్టి సారించిన ప్పుడే గ్రీవెన్స్‌లకు సమర్థవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.

గోపాలపురం మండలం రాజంపాలెం గ్రామంలోని చూపుడు కొండ ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉందని, ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని స్థానిక గ్రామస్థుడు మద్దాల వెంకట రమణ అర్జీ అందజేశారు. కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన ఇంటి శ్రీను, కనుపూరు గ్రామంలో తన వ్యవసాయ భూమి రీ-సర్వేలో తక్కువగా నమోదు చేశారని ,సరిచేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

రంగంపేటకు చెందిన పెందుర్తి లక్ష్మీ, వ్యవసాయ ఆధునీకరణ కోసం సబ్సిడీపై ట్రాక్టర్ కొనుగోలు చేసినప్పటికీ సబ్సిడీ విడుదల కాలేదని అర్జీ అందజేశారు.

కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో 240 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. శాఖల వారీగా పరిశీలిస్తే రెవెన్యూ శాఖకు 106, పంచాయతీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి శాఖకు 68, హెూమ్ శాఖకు 16, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖకు 9, మహిళలు, పిల్లలు, వికలాంగులు సీనియర్ సిటిజన్ల శాఖకు 5, పరిశ్రమలు వాణిజ్యం, వ్యవసాయం సహకారం, మానవ వనరులు (పాఠశాల విద్య) శాఖలకు తలో 3 చొప్పున, ఆరోగ్యం, వైద్యం కుటుంబ సంక్షేమం, హౌసింగ్, వినియోగదారులవ్యవహారాలు%--%ఆహారం%--%పౌర సరఫరాలు శాఖలకు తలో 2 చొప్పున, శక్తి శాఖకు 1 దరఖాస్తు అందినట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, ఎస్డీసీ కే. భాస్కర్ రెడ్డి, వి. భాగ్యవతి, సిపివో ఎల్ అప్పల కొండ, డీఎస్పీ విద్య, డిడిఓ వి. శాంతామణి, డీఎస్వో వి. పార్వతి, డీఐపీఆర్వో కే. లక్ష్మీ నారాయణ, డీఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి, జిల్లా సర్వే అధికారి బి. లక్ష్మీ నారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ పి జి ఆర్ ఎస్ లో 37 ఫిర్యాదులు స్వీకరణ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 22:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి. నరసింహ కిషోర్ నిర్వహించారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం" కార్యక్రమానికి 37 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు ఇతర కేసులకు



సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించారు.

# ఘనంగా సెమీ క్రిస్టమస్ సెలబ్రేషన్



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, డిసెంబర్ 22 :** క్రిస్టమస్ పండుగ త్యాగం, ప్రేమ, కరుణ, శాంతి వంటి విలువలను సమాజానికి బోధిస్తాయని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు .ఆదివారం రాత్రి కామయ్యపాలెంలో షాలోమ్ ప్రేయర్ హౌస్ పాస్టర్ నక్క శ్రీను( సామ్యూల్ )ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే బాలరాజు, గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు బి ఎజ్రా శాస్త్రి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జీవితం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆటపాటలతో క్రీస్తు గీతాలాపన విశేషంగా ఆకట్టుకున్నాయి .అనంతరం వ ృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పదం వెంకటక ృష? ,గుడెల్లి లక్ష్మీనారాయణ ,గూడపాటి అరుణ్ కుమార్, బండారు అనిల్, పానుగంటి శ్రీనివాస్, మధు, నాగరాజు, శ్రీనివాస్ ,స్వామి, సంఘస్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకత ను ప్రోత్సహించాలి

* ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘూ స్వరూప్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 22**

తూర్పు గోదావరి జిల్లా శ్రీ సత్య సాయి గురుకులంలో రెండు రోజులు పాటు కొనసాగిన సోమవారం సైన్స్ ఫెయిర్ సోమవారం ముగిసింది. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా హాజరై ఫలితాలను విడుదల చేసిన ఇంచార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘూ స్వరూప్, విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశం అందించారు.

ఈ సందరరేగా మేఘ స్వరూప్ మాట్లాడుతూ, తాను ఈ స్థితిలో ఉండడానికి కారణం జీవితంలో తనకు చదువు చెప్పిన గురువులే అన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా, పరిశోధకులుగా ఎదగాలని క ృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి నిత్య విద్యార్థిగా ఉండి కొత్త ఆవిష్కరణల పరిశోధన పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. విద్యార్థులకు అగ్రికల్చరల్ సస్టైనబిలిటీ పై ద ృష్టి పెట్టమని సూచించారు. " ఆర్గానిక్ పంటలు, చెత్త నుండి సంపద మార్గాలపై ద ృష్టి పెట్టడం అవసరమన్నారు. .

జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ యాజమాన్యాల పాఠశాలల నుండి మొత్తం 230 ప్రాజెక్టులు పాల్గొన్నట్లు తెలిపారు. వీటిలో 11 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక అయ్యాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి గురుకులం కరెస్పాండెంట్ శ్యామ సుందర్, ప్రిన్సిపల్ గురయ్య, జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె. వాసుదేవరావు, కొవ్వూరు డివిజన్ డీవైఈవో బి. దిలీప్ కుమార్, జిల్లా సైన్స్ ఆఫీసర్ జివిఎన్ఎస్ నెహ్రూ, ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర సహ కార్యదర్శి కోలా సత్యనారాయణ, మంగిన రామారావు, టీ. రామానుజం, రమణ రావు, ఎస్.ఎల్.వి. రమేష్, కమిటీ సభ్యులు వైవి రామారావు, టీ. చక్రధర్, ఎస్. రవికుమార్, ఎ. మల్లేశ్వర రావు, జాన్సన్ మునీశ్వర రావు వివిధ పాఠశాలల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# స్వామివారి ఆశీస్సులతో దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తాం.

నూతన కమిటీ చైర్మన్ బండి వెంకటరత్నం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 22.** పెద్ద తాడేపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి సన్నిధిలో పరిమి సూర్యనారాయణ అధ్యక్షతన

ఆలయ ఉత్సవ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు బండి వెంకటరత్నం, మేడికొండ నాగేశ్వరరావు, ఆలపాటి వెంకటేశ్వరరావు, ఉడతా బాలాజీ, పసుమర్తి సుబ్బలక్ష్మి, పడమట గోపాలకృష్ణ, వెదుళ్ళ మధువాణి, కోన పాముల ప్రసాద్, రుద్రపాక రాంబాబు,కమిటీ సభ్యులుగా ప్రమాణ శ్రీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పోతుల అన్నవరం, ఎంపీటీసీ, సత్యనారాయణ ఎంపీటీసీ గోవిందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో స్వామివారి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు సహాయ సహకారాలు అవసరమని దీంతో ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పరిమి సురేష్, తోపాటు పెద్ద ఎత్తున భక్తులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# యూటీఎఫ్ జిల్లా నూతన కౌన్సిల్ సమావేశం




**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 22:**ప్రభుత్వాల ఆధునిక విద్యా ధోరణి, ఉపాధ్యాయులకు యాప్ ల భారం, ప్రభుత్వ విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేబడుతున్న ప్రైవేట్ ధోరణులుతో సర్కారీ విద్య రోజు రోజుకి బలహీన పడుతోందని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ పి.డి.ఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి పేర్కొన్నారు. తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామంలో యూ.టి.ఎఫ్ తూర్పు గోదావరి జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం జరిగింది. జిల్లా నాల్గవ నూతన కౌన్సిల్ సమావేశం అధ్యక్షులు జయకర్, కార్యదర్శి షరీఫ్ అద్వర్యంలో జరిగిన ఈ సమావేశాన్ని జిల్లా కార్యదర్శి డి.మనోజ్ కుమార్ నిర్వహించారు. సమావేశానికి ముందుగా జాతీయ పతాకాన్ని యూ.టి.ఎఫ్ నాయకులు జి.చిట్టిబాబు, ఎస్.టి.ఎఫ్.ఐ పతాకాన్ని ఎం.అరుణ కుమారి, యూ.టి.ఎఫ్ పతాకాన్ని ఎం.రాజకుమారి లు ఆవిష్కరించారు. కార్యకర్తకు ఉద్యమ గీతాలను ఆలపించారు. అమరులైన ఉద్యమ కారుల నాయకుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ గోపి మూర్తి మాట్లాడుతూ కార్మికుల పని గంటల విధానం పెంచుతూ కూటమి ప్రభుత్వం బిల్లు ప్రవేసబెట్టటం దారుణమైన విషయంగా తెలిపారు. పిపిపి విధానంలో ప్రభుత్వ మెడికల్ కాలేజి లను ప్రైవేట్ పరం చెయ్యటం వల్ల పేద ప్రజలకు ఎంతో నష్టం కల్గుతుందన్నారు. ప్రభుత్వ వింత ధోరణి వల్ల భవిష్యత్ లో ప్రభుత్వ బడుల పరిస్థితి ఆందోళనకరంగా మారుతుందని రాష్ట్ర కార్యదర్శి అరుణ కుమారి పేర్కొన్నారు. యాప్ ల భారంతో తరగతి గదుల్లో చదువు చెప్పే అవకాశం ఉండటం లేదని, అలాగే విద్యార్థులకు నాణ్యమైన చదువు మాటెలా వున్నా వారి మార్కులు పెర్సెంటేజ్ కాగితాలపై చూపాల్సి వస్తోందని వాపోయారు. తాళ్లపూడి మండలంలో యూటీఎఫ్ ను ప్రారంభించిన కీర్తి శేషులు పాటూరి సూరయ్య పేరుతో సభ ప్రాంగణాన్ని, దివంగత నాయకులు షేక్ షాబ్జి పేరుతో సభ వేదికను గుర్తించి సమావేశం నిర్వహించారు. ఎం.టి.ఎఫ్ ఉద్యోగులను రెగ్యులైజ్ చేయాలని, కొత్త పి.ఆర్.సి వేయాలని, ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తప్పించాలని, సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేయాలని తీర్మానాలను ఆమోదించారు. కార్యక్రమంలో యూటీఫ్ వ్యవస్థా లపకులు కీ.శే.పోలిశెట్టి సీతారామయ్య కుమారుడు పి.వి.నరసింహారావు సంస్థకు 25 వేల రూపాయల విరాళం అందించారని సంఘ మాజీ ప్రధాన కార్యదర్శి కె. ఆదిశేషుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజిల్లా నాయకులు విజయ గౌరీ, కార్యదర్శి మనోజ్ కుమార్, సీతాదేవి, రాఘవులు, మండల యూటీఎఫ్ నాయకులు బి.శంకర్, కె.క్రాంతి కుమార్, వెంకట రమణ, విజయబాబు, సుబ్బలక్ష్మి, క ృష?వేణి, సిహెచ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడు వారాల వెంకన్న దర్శనానికి భక్తుల పోటెత్తింపు



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 22:** కోనసీమ తిరుమల గా ప్రసిద్ధి చెందిన ఏడువారాల వెంకటేశ్వర స్వామివారి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. సోమవారం ఆలయ సన్నిధిలో మేలుకొలుపు సేవ, ఐశ్వర్య లక్ష్మి హెూమం, అలంకరణ ఉత్సవం, సుప్రభాత సేవలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారి మొక్కులు తీర్చుకుని దర్శనం చేసుకున్నారు.

దర్శనానంతరం ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు. ఆలయంలో జరుగుతున్న అన్నప్రసాద కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలం, ఆరిపాక గ్రామానికి చెందిన రావడ రవికుమార్ – అనురాధ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి రూ.53,786 విరాళంగా సమర్పించారు.

ఈ సందరరేగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారేణలతో దంపతులను ఆశీర్వదించగా, ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని వారికి బహూకరించారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో వెలుగొందింది.

## రోడ్లు, డ్రైనేజీలపై అక్రమ వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవు

- ఇంచార్జ్ కమిషనర్ ఎం.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ పెన్ పవర్, డిసెంబర్ 22:**రహదారులు,డ్రైనేజీలను ఆక్రమించి అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎం.వి.వి. సత్యనారాయణ హెచ్చరించారు.సోమవారం ఉదయం కాకినాడ నగరంలోని సినిమా రోడ్లలో మంత్రి ప్రగడ వారి సత్రం వద్ద డ్రైనేజీపై అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న ప్రాంతాలను ఆయన స్వయంగా పరిశీలించారు. డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపారాలు చేయడం సరికాదని, కేటాయించిన షాపుల్లోనే వ్యాపారాలు నిర్వహించాలని వ్యాపారస్తులకు సూచించారు. ఈ సందరరేగా అక్కడ ఉన్న అక్రమాలను వెంటనే తొలగింపజేశారు.అలాగే డ్రైనేజీలపై ఉన్న అన్ని ఆక్రమణలను తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం సంత చెరువు ప్రాంతం,పండ్ల మార్కెట్ పరిసరాల్లో రోడ్డుపై ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని కూడా ఆయన హెచ్చరించారు. రోడ్డుమార్జిన్‌ను ఆక్రమించుకుని వ్యాపారం చేయడం సరికాదని, మార్జిన్‌కు బయటే వ్యాపారాలు నిర్వహించాలని స్పష్టంగా సూచించారు.ఈ సందరరేగా సంత చెరువు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కూడా ఇంచార్జ్ కమిషనర్ సందర్శించారు. అక్రమ వ్యాపారాలు జరుగుతున్న ప్రాంతాల్లో వెంటనే వాటిని తొలగించాలని సంబంధిత వ్యాపార స్తులకు, అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కే.టి. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డా.ప ృథ్వి చరణ్,ఈఈ ఆదినారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీ కార్యాలయంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ చైర్మన్ ఛాంబర్ ప్రారంభం



**కాకినాడ, పెన్ పవర్ డిసెంబర్ 22:**
నియోజకవర్గ అభివ ృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఏర్పాటు చేసిన నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌కు సంబంధించి కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో చైర్మన్ ఛాంబర్‌ను ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ఘనంగా ప్రారంభించారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ,నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను సమర్థవంతంగా గుర్తించి వేగవంతమైన పరిష్కారా నికి విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అభివ ృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా అమలు చేయడమే లక్ష్యంగా యూనిట్ పనిచేస్తుందని స్పష్టం చేశారు.ఈ యూనిట్‌కు ప్రత్యేక అధికారిగా అదనపు కమిషనర్ కే.టి.సుధాకర్ వ్యవహరిస్తున్నారని,సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్య క ృషి టీమ్ సభ్యులుగా వడ్డి సూర్యకుమారి, బండారు జ్యోతి సుష్మ, పాలికా దేవిక,నంబారు సాయి పూజ,మహమ్మద్ షబీనా ఉండగా,యంగ్ ప్రొఫెషనల్‌గా మేచినేని దివ్య రాణి వ్యవహరిస్తు న్నారని పేర్కొన్నారు.నూతనంగా ప్రారంభమైన చైర్మన్ ఛాంబర్ ద్వారా నియోజకవర్గానికి సంబంధించిన అభివ ృద్ధి ప్రణాళికలు,ప్రజా ఫిర్యాదులు, యాక్షన్ ప్లాన్ అమలును మరింత సమర్థవంతంగాపర్యవేక్షించనున్నట్లు ఎమ్మెల్యే వనమాడి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారా యణ, అదనపు కమిషనర్ కే.టి. సుధాకర్, ఎస్.ఈ. పి. వెంకట్రావు, డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డా. ప ృథ్వి చరణ్, డీసీపీ క ృషా?రావు, టీపీఆర్ఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## తూరంగి గ్రామాన్ని పొల్యూషన్ నుంచి రక్షించాలి: పితాని వెంకట రాము



**కాకినాడ రూరల్, డిసెంబర్ 22:**కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలోని తురంగేశ్వర నగర్ ప్రాంతంలో ఇండ్ల మధ్యన అనధికారికంగా యాసిడ్ ట్యాంకర్ల ద్వారా ప్లాస్టిక్ డబ్బాలలోకి ఫిల్లింగ్ జరుగుతున్నదని జనసేన నాయకులు, మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయమై ఆయన కలెక్టర్ గ్రీవెన్స్‌కు ఫిర్యాదు చేయగా, జిల్లా పంచాయతీ అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.అలాగే యానం రోడ్డులో ఉన్న రైస్ మిల్లు నుంచి ధాన్యం దూగర రోడ్డుపై చిందుతూ ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని మరో ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ ఫిర్యాదుపై స్పందించిన సంబంధిత పొల్యూషన్ నియంత్రణ అధికారులు ప్రజలకు, వాహన దారులకు ఇబ్బందులు కలగకుండా సదరు మిల్లుపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## హనుమంతరావు కుటుంబానికి అండగా జనసేన ఉండగా - సువరరాజు



**గోపాలపురం/నల్లజర్ల, పెన్ పవర్, డిసెంబర్ 22.**జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకుని జనసైనికులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డి గర్ల సువర? రాజు అన్నారు. నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామానికి చెందిన బాలిన హనుమంతరావు ఇటీవల మ ృతి చెందారు. ఆయన గత 30 ఏళ్లుగా గ్రామపంచాయతీలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్నారు. ఆయన అకాలమ ృతితో కుటుంబం ఇబ్బందులకు గురైంది. విషయం తెలుసుకున్న జన సైనికులు మ ృతిని ఇంటికి వెళ్లి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. తాము సేకరించిన పదివేల రూపాయలు నగదును ఇంచార్జ్ సువర?రాజు చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందరరేగా సువర? రాజు మాట్లాడుతూ జనసేన పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. తమ పార్టీ సిద్ధాంతం సాటివారికి సహాయం చేయడమే అన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ జన సైనికులు తమ మానవత్వాన్ని చాటుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు శివకాల సురేష్, నల్లజర్ల సొసైటీ డైరెక్టర్ గుడిసె శివక ృష?, ఐటి కోఆర్డినేటర్ ఉన్నమట్ల సత్య కిరణ్, నల్లజర్ల మండల ప్రధాన కార్యదర్శి కటారి సాయి తేజ, పూరెల్ల సత్యనారాయణ, గుండా బత్తుల వరుణ్, మైనం రాంప్రసాద్, రేలంగి సతీష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందరరేగా బాధిత కుటుంబీకులు జనసేన నాయకులకు క ృతజ్ఞతలు తెలిపారు.

## అరుగోలను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల జూనియర్ కాలేజీకు షెడ్ నిర్మించిన అరుగోలను నూకల బుల్లియ్య ఎన్ వి ఆర్ కేర్ హాస్పిటల్.

- షెడ్ దాత నూకల బుల్లియ్య ను
- ఘనంగా సన్మానించిన ప్రిన్సిపాల్ స్టాఫ్ విద్యార్థులు .



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 22.**అరుగోలను లో డాక్టర్ .బి.ఆర్. అంబేద్కర్ గురుకుల జూనియర్ కాలేజీకు ఆర్ ఒ ప్లాంట్ షెడ్ నిర్మించిన అరుగోలను నూకల బుల్లియ్య ఎన్ వి ఆర్ కేర్ హాస్పిటల్ సౌజన్యం తో సుమారుగా 50 వేల రూపాయలు విలువ గా షెడ్ ను నిర్మించారు. జూనియర్ కాలేజీ లో ఆర్ ఓ ప్లాంట్ కు ఎండ, వాన కు ఇబ్బంది పడుతున్నారనీ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎమ్. దుర్గారావు నూకల బుల్లియ్య ని కోరగా తాగునీరు కు ఏ ఇబ్బందులు కలుగకుండా వెంటనే స్పందించి నూతన షెడ్ ను నిర్మాణం చేసి సోమవారం జూనియర్ కాలేజీ కి అప్పచెప్పారు. షెడ్ నిర్మాత దాత నూకల బుల్లియ్య ఎన్ వి ఆర్ ఎమర్జెన్సీ కేర్ హాస్పిటల్ అధినేత నూకల బుల్లియ్య ని ప్రిన్సిపాల్ ఎమ్.దుర్గారావు, ఎం.వెంకటేశ్వర్లు, స్టాఫ్ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ డిగ్రీకాలేజ్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం.

భారతీయ గణిత శాస్త్రవేత్త రామానుజన్ విద్యార్థులకు ఆదర్శం కావాలి: ప్రిన్సిపాల్ సునీత.



**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 22:** ప్రతి విద్యార్థికి భారతీయ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ ఆదర్శం కావాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత అన్నారు. జాతీయ గణిత దినోత్సవం సందరరేగా కళాశాల ప్రాంగణంలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర విభాగ ఇన్చార్జ్ కె. సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన

కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సునీత శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 1887 సంవత్సరంలో జన్మించిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందరరేగా ప్రతి సంవత్సరం జాతీయ గణిత దినోత్సవంగా అన్నారు. శ్రీనివాస రామానుజన్ ఒక గొప్ప భారతీయ గణిత మేధావని, వీరు సంఖ్యా సిద్ధాంతం, అనంత శ్రేణులు, గణిత విశ్లేషణ వంటి రంగాలలో అదుతేమైన క ృషి చేశారన్నారు. ప్రపంచవ్యాప్తంగా గణిత శాస్త్రవేత్తలను అబ్బురు పరిచే విధంగా గణిత శాస్త్రంలో అనేక క్రొత్త ఆవిష్కరణలు చేశారన్నారు. ఆయన 1920 సంవత్సరంలో 32 ఏళ్ల ప్రాయంలోనే మరణించడం దురద ృష్టకరమన్నారు. 1729 వంటి ప్రధాన సంఖ్యల ద్వారా చిరస్మరణీయులయ్యారు కొనియాడరు. విద్యార్డులకు ఆన్లైన్ ద్వారా క్విజ్ నిర్వహించి గెలుపొందిన విధ్యార్డులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు వి. రామ రావు ఎస్కె మదీనా, డా. వరప్రసాద్, వీరభద్రం రావు, శ్రీ లక్ష్మి,డా. కె బంగార్రాజు,మేరి రొసిలిన పుష్పా, సతీశ్,రాజేశ్, విద్యార్థినీ విద్యార్డులు పాల్గొన్నారు.

## సి ఐ డి కార్యాలయంలో డిజిటల్ భద్రతపై అవగాహన కార్యశాల




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 22:**డిజిటల్ భద్రత, ఆన్‌లైన్ మోసాలు, మహిళలపై నేరాలు, ఒత్తిడి సమన్వయం అంశాలపై అవగాహన కల్పించే వర్క్‌షాప్‌ను నగరం లోని సి ఐ డి ప్రాంతీయ కార్యాలయం ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమం సి ఐ డి అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఆస్మా ఫరీన్ పర్యవేక్షణలో జరిగింది.

ఈ సందరరేగా ఆస్మా ఫరీన్ మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు వేగంగా పెరుగుతున్నాయని, ఉద్యోగులు , ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు, బాలికలపై నేరాల నివారణకు సంబంధిత చట్టాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు .మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొంటే విధి నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగుతుందని పేర్కొన్నారు.

వర్క్‌షాప్‌లో భాగంగా వివిధ అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

బెట్టింగ్ యాప్‌లు, లోన్ యాప్‌ల వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలపై గోదావరి గ్లోబల్ యూనివర్సిటీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ పీ. కల్యాణ్ చక్రవర్తి వివరించారు. పెట్టుబడి మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దుర్వినియోగంపై అమరావతి సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ట్రైనర్ సానబోయిన అశ్రిత్ కుమార్ అవగాహన కల్పించారు.

మహిళలు, బాలికలపై నేరాలు, పోక్సో చట్టం అమలు అంశాలపై తూర్పు గోదావరి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ పేరిచర్ల సూర్య ప్రభావతి ప్రసంగించారు. ఒత్తిడి తగ్గింపు, సమయ నిర్వహణ అంశాలపై ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌కు చెందిన సైకాలజిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ , ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఎం. గోపాల క ృష? వివరించారు.ఈ వర్క్‌షాప్‌లో సి ఐ డి ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపక్షాన నిలబడ్డ కాకినాడ ఎంపీలు

మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ అభినందన



**కాకినాడ రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 22:**ఇటీవల 19 రోజుల పాటు నిర్వహించిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కాకినాడ జిల్లాకు చెందిన లోక్‌సభ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రజాపక్షాన నిలబడి చురుకుగా పాల్గొనడం అభినందనీయమని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ అన్నారు.రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు రాష్ట్రానికి రావలసిన నిధులు, మౌలిక వసతులు,అభివృద్ధి అంశాలపై ఇద్దరు ఎంపీలు పార్లమెంటులో దాదాపు ప్రతిరోజూ కీలక విషయాలు లేవనెత్తారని తెలిపారు.లోక్‌సభలో తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ విద్య, వైద్యం, ఐటిడిఏ, ట్రామా కేర్ కేంద్రాలు, బీఎస్ఎన్ఎల్ 4జీ టవర్లు, మహిళా వసతి గృహాల వంటి అంశాలను ప్రస్తావించగా, రాజ్యసభలో సానా సతీష్ బాబు యువత, పర్యాటకం, పరిశ్రమలు, ఆక్వా, క్రీడలు, తీర భద్రత, వాతావరణ మార్పులపై చర్చించారని చెప్పారు.ప్రజల సమస్యలను చట్టసభల్లో గళమెత్తుతున్న ఇద్దరు ఎంపీలు అభినందనీయులని అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు.

# రామానుజన్ వంటి గొప్ప వ్యక్తుల జీవితం స్ఫూర్తిదాయకం: డా. అడ్డాల

**కాకినాడ రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 22:**స్థానిక అక్షర పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,గణిత శాస్త్ర ఉపాధ్యాయులు గోపాలకృష?ను డా. అడ్డాల సత్యనారాయణ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ, భారతదేశం గర్వించదగ్గ గొప్ప గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించు కుని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.గణిత శాస్త్రానికి



రామానుజన్ చేసిన విశేష కృషిని గౌరవిస్తూ భారత ప్రభుత్వం 2012లో ఆయన 125వ జయంతి సందర్భంగా డిసెంబర్ 22ను జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు.విద్యార్థులలో గణితం పట్ల ఆసక్తిని పెంచడం,గణితంపై ఉన్న భయాన్ని తొలగించడమే ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్న డా.అడ్డాల, రామానుజన్ వంటి మహానుభావుల జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయ కమని అన్నారు.ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు గోపాలకృష? మాట్లాడుతూ, శ్రీనివాస రామానుజన్ 1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఈరోడ్‌లో జన్మించారని తెలిపారు. ఎటువంటి అధికారిక శిక్షణ లేకపోయినా స్వయంకృషితో గణితంలోని క్లిష్టమైన సిద్ధాంతాలను కనుగొని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని వివరించారు.మానవ మేధస్సు అభివృద్ధిలో గణితం కీలక పాత్ర పోషిస్తుందని,విద్యార్థులను ప్రోత్స హించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో క్విజ్ పోటీలు,ఒలింపియాడ్స్ నిర్వహించడం, రోజువారీ జీవితంలో గణితం ఉపయోగాన్ని వివరించడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. గణితం అంటే కేవలం అంకెలు, లెక్కలు మాత్రమే కాదని, అది ఒక క్రమశిక్షణ అని పేర్కొంటూ "గణితం విశ్వానికి భాష" అని నమ్మి దానిని ఇష్టపడి నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అక్షర పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తండ్రిని కోల్పోయిన ఇద్దరు ఆడపిల్లలను దత్తత తీసుకున్న మంత్రి సుభాష్



**రామచంద్రపురం ,పెన్ పవర్, డిసెంబర్ 22:**
ఉట్రుమిల్లి గ్రామంలో ఇటీవల జరిగిన ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన పితాని ధనుశ్రీ, భార్గవి అనే ఇద్దరు ఆడపిల్లల కుటుంబా నికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అండగా నిలిచారు. తండ్రి లేని ఈ ఇద్దరు చిన్నారుల పరిస్థితిని చూసి మంత్రి సుభాష్ చలించిపోయారు.ఈ సందర్భంగా తక్షణమే రూ.10 వేల ఆర్థిక సహాయం అందించిన మంత్రి, ఈ ఇద్దరు ఆడపిల్లలను దత్తత తీసుకుని వారి భవిష్యత్తుకు పూర్తి బాధ్యత వహిస్తానని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు.ఇటీవల ఈ పిల్లల తండ్రి పితాని రాధాకృష? అకస్మాత్తుగా మృతి చెందడంతో కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. ఆర్థికంగా నిలువునా దెబ్బతిన్న కుటుంబ పరిస్థితిని స్థానికులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఆయన పిల్లల పూర్తి బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. అలాగే తండ్రి పెద్దకార్యానికి కూడా సహకరిస్తానని తెలిపారు.మంత్రి సుభాష్ చూపిన మానవత్వం, సానుభూతికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి అధికారులు కృషి చెయ్యాలి. రాజ మనోహర్

**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 22.**గ్రామాల అభివృద్ధికి స్థానిక అధికారులు కృషి చేయాలని మండల అభివృద్ధి అధికారి జి రాజ మనోహర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, విలేజ్ సర్వేయర్లు, డిజిటల్ అసిస్టెంట్లకు ఒక్కరోజు శిక్షణ తరగతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో సొంత ఆదాయ వనరుల పెంపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. తమ పంచాయతీ పరిధిలో వనరులు ఏమున్నాయి అనేది ముందు తెలుసుకోవాల్సి ఉందన్నారు. వాటి ద్వారా ఆదాయాన్ని ఎలా పెంచుకోవాలి అనేదానిపై దృష్టి పెట్టాలన్నారు. స్థానికంగా వచ్చిన ఆదాయంతో గ్రామాల్లో పలు సమస్యలను పరిష్కరించవచ్చని వారికి సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల్లో ఉండే అధికారులు సొంత ఆదాయ వనరుల పెంపునకు సాంకేతిక వ్యూహాలు రచించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఆర్ సుజాత, ఏవో కేఎం మంగతాయారు. తదితరులు ఉన్నారు.



# అమలాపురంశ్రీ శ్రీ కళావేదికలో కొత్తపేట కవుల కవితా గానం

**కొత్తపేట,పెన్ పవర్, డిసెంబర్ 22:**అమలాపురంలో శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా-సంస్కృతి శాఖ సంయుక్త నిర్వహణలో జరిగిన 160వ జాతీయ శతాధిక కవి గాయక సమ్మేళనంలో కొత్తపేటకు చెందిన కవులు కవితా గానం చేసి విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కవి, ప్రియదర్శిని బాలవిహార్ హైస్కూల్ కరస్పాండెంట్ అద్దంకి బుద్ధ చంద్రదేవ్,
కవి-నటుడు-అధ్యాపకుడు-పాత్రికేయుడు డాక్టర్ వి.వి.వి.ఎస్. సుబ్బారావు, కవి , ప్రభుత్వ ఉపాధ్యాయుడు, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి కాజా మొహిద్దీన్ తమ కవితా గానంతో ప్రతిభను చాటారు.ఈ సందర్భంగా వారి ప్రతిభను గుర్తించి శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కళారత్న డాక్టర్ కత్తి మండ ప్రతాప్ కుమార్, ఏపీ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్పీ కళారత్న డాక్టర్ కొండా నరసింహారావు దంపతులు, జిల్లా కన్వీనర్ బివివి సత్యనారాయణ,



జిల్లా అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ పార్థసారథి, గౌరవ సలహాదారు డాక్టర్ కావూరి శ్రీనివాస్ తదితరులు పూలమాలలు, శాలువాలు, మెమొటోలు, ప్రశంసా పత్రాలతో కొత్తపేట కవులను ఘనంగా సత్కరించారు.

# పోలీస్ శిక్షణా కాలాన్ని క్రమశిక్షణతో పూర్తి చేసుకోవాలి



తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్,22:**శిక్షణా కాలాన్ని చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో పూర్తి చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ సహాయపడే అలవర్చుకోవాలని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ అన్నారు. స్టైపెండరీ కేడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల 9 నెలల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ విచ్చేసారు.
జీవితంలో నూతన అధ్యయనాన్ని ప్రారంభించిన సందర్భంగా 141 కాండిడేట్స్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పోలీస్ శాఖ లో వచ్చే 30 సంవత్సరాలు పాటు రాష్ట్రానికి సేవ చెయ్యాలన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ కి నాల్గవ బెటాలియన్ కమాండెంట్ పి. సత్తిబాబు ఇతర పోలీసు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి స్టైపెండరీ కేడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల 9 నెలల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల ను ఉద్దేశించి మాట్లాడుతూ, మీరందరూ ప్రభుత్వ ఉద్యోగం సాధించడం గర్వ కారణమని, 9 నెలల పాటు సాగే శిక్షణ ను కొనసాగిస్తూ ప్రతికూల ఆలోచనలు లేకుండా క్రమశిక్షణతో పూర్తి చేయా లన్నారు. దుర అలవాట్ల జోలికి పోవద్దని, సమాజంలో ఉన్న కష్టాలను తెలుసుకొని, వాటి పట్ల మానవత్వంతో స్పందించి సహాయం చేయాలని సూచించారు. నక్సలైజాన్ని పూర్తిగా రూపుమాపడంలో ఏపీఎస్పీ పాత్ర కీలకమన్నారు. పోలీస్ శాఖలోని వివిధ విభాగాల గురించి, శాఖ లో తన అనుభవాలను వివరించారు.ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ మాట్లాడుతూ, పోలీస్ శిక్షణ శారీరకంగా, మానసికంగా, నైతికంగా బాధ్యతాయుతమైన పోలీస్ సిబ్బందిని తయారు చేసే ప్రక్రియ అన్నారు. శిక్షణార్థులకు శిక్షణా కేంద్రంలో సురక్షితమైన, క్రమబద్ధమైన, ప్రేరణాత్మక వాతావరణం కల్పించామని అన్నారు. మీ 9 నెలలు శిక్షణ అనంతరం పరీక్షల్లో 50 శాతం మార్కులతో ఉత్తీర?త సాధించిన వారికి మాత్రమే పోలీస్ కానిస్టేబుల్ గా అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. నాలుగోవ బెటాలియన్ కి ట్రైనింగ్ నిమిత్తం వచ్చిన 141 మందిని ఉత్తమ పోలీస్ కానిస్టేబుళ్లుగా తీర్చిదిద్దుతా మన్నారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడడంలో, సైబర్ నేరాలు అరికట్టడంలో మెరుగైన శిక్షణను అందిస్తామని ఈ శిక్షణా కేంద్ర ప్రిన్సిపాల్ గా హామీ ఇస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) యల్. చెంచి రెడ్డి గారు, ట్రైనింగ్ అడిషనల్ కమాండెంట్ వి.వి. వి. సత్యనారాయణ, అసిస్టెంట్ కమాండెంట్ ట్రైనింగ్ టి. నాగ శ్రీనివాస్ , ఆర్ ఐ కె. నరసింహారావు , ఆర్ ఐ (యూనిట్ లైసెనింగ్ ఆఫీసర్) జల్లు శ్రీనివాసరావు , ఇన్స్పెక్టర్ (బొమ్మూరు) కాశి విశ్వనాథం , ఇన్స్పెక్టర్ (డి టి సి) ఆర్ సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఆర్ ఐ లు, ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మెరిగేనా సేవలు అందించండి : ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 22.**తాడేపల్లిగూడెం తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్ సేవలు ఆదర్శనీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. దాతల సహకారంతో సుమారు రెండు లక్షల రూపాయలు వెచ్చించి ఆధునికరించిన తహసిల్దార్ కార్యాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు సహజంగానే ఏదో



ఆఫీసుకు వచ్చాం, మన పని చేసుకుని వెళ్లిపోయాం అనుకుంటూ ఉద్యోగ జీవితం గడిపేస్తారన్నారు. కానీ మన ఇంటిని మనం ఎంత అందంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దుకుంటామో, అదేవిధంగా మనం పని చేసే ఆఫీసును కూడా అందంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు.ఏదో ఆఫీసుకు వచ్చాం, పని,చేసుకుని వెళ్లిపోయాం అన్నట్లుగా కాకుండా తాను కూర్చుని పని చేసే ఆఫీసు సౌకర్యవంతంగా, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా ఉండాలనే సంకల్పంతో తహసిల్దార్ సునీల్ కుమార్ చేసిన కృషిని పలువురు ఆదర్శంగా తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం నుంచి నిధుల కోసం ఎదురు చూడకుండా దాతల సహకారంతో కార్యాలయాన్ని ఆధునికరించడం అభినందనీయమన్నారు. ఆఫీసులో ప్రశాంతమైన వాతావరణం ఉంటే అధికారులు మరింత సమర్థవంతంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతారు అన్నారు. కార్యాలయం ఆధునీకరణకు చొరవ చూపించిన తహసిల్దార్ సునీల్ కుమార్ కు అభినందనలు తెలుపుతూ, దీనికి సహకరించిన దాతలకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు. ఎప్పుడో బ్రిటిష్ వారి కాలంలో నిర్మించిన పురాతన భవనం శిథిలావస్థకు చేరడంతో తహసిల్దార్ కార్యాలయాన్ని గత కొన్ని సంవత్సరాలుగా వీఆర్వోల కోసం నిర్మించిన భవనంలో నిర్వహిస్తున్నారు. 2017లో నూతన భవన నిర్మాణం చేపట్టినప్పటికీ అది మధ్యలోనే ఆగిపోయింది. దీంతో ప్రస్తుతం ఉన్న కార్యాలయం భవనం ఇరుకుగా, అసౌకర్యంగా మారింది. దీంతో తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్ చొరవ తీసుకుని దాతల సహకారంతో కార్యాలయాన్ని ఆధునికంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు. ఆయన కృషిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మైలవరపు గోపాలకృష?, పాలూరి వెంకటేశ్వరరావు, పసల కొండ, పసుమర్తి రామలక్ష్మణులు, మద్దిపాటి రవితేజ, ఆఫీసు డిప్యూటీ తాసిల్దార్ కాళీ కృష?, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దారు, గ్రామ రెవెన్యూ అధికారులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, ఎంపీడీవో వి.చంద్రశేఖరం తదితర అధికారులు ఆధునీకరించిన మండల రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించి దీనికి కృషి చేసిన తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు.

# రితికా ఫౌండేషన్ బెస్ట్ నంది అవార్డ 2025 అందుకున్న ఆకొండి,ఆణివిళ్ళ.



**కాత్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 22:**కాత్రేనికోన గ్రామానికి చెందిన అన్నా చెల్లెలు అయిన ఆకొండి నాగ రవీంద్ర జోగయ్య శాస్త్రికి వాస్తు,జ్యోతిషం, సాహితీ, సామాజిక సేవలకు గాను, ఆకొండి వారి ఆడపడుచు అయిన డా. ఆణివిళ్ళ శ్రీవాణి సుబ్బలక్ష్మికి తెలుగులో ప్రాచీన సాహిత్య పరిశోధనలో ఇటీవల డాక్టరేట్ తీసుకున్న సందర్భంగా రితికా ఫౌడేషన్ వారు ద్వారకా తిరుమలలో దుశ్శాలువతో ఘనంగా సత్కరించి బెస్ట్ నంది పురస్కారం అందజేసారు. ఈ సందర్భంగా ఫ్రెండ్లీ క్లబ్ సభ్యులు గ్రంధి నానాజీ, తాతపూడి లక్ష్మీ నారాయణ మూర్తి, ఆకొండి ఉమామహేష్, సుంకర పవిత్ర, సుంకర బుజ్జి,చల్లా గోపి, రాధాకృష? తాతపూడి కృష?, ఆణివిళ్ళ ఉషా కిరణ్, యోగీరామ్, సూర్య కామేశ్వర రావు, ఫణికాంత్ మరియు పత్రికా విలేఖరులు, మిత్రులు, బంధువులు పలువురు అభినందించారు.

# అభివృద్ధి కి గ్రామస్తుల సహకారం ఎంతో అవసరం. సర్పంచ్ నాగరాజు



**గోపాలపురం/నల్లజర్ల, పెన్ పవర్, డిసెంబర్ 22.**
గ్రామ అభివృద్ధికి పార్టీ రహితంగా అంతా కృషి చేయాలని నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం తెలికిచెర్ల గ్రామ సర్పంచ్ బండి చిన్న నాగరాజు (చిట్టి) అన్నారు. స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు సహకారంతో గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ రహదారుల నిర్మాణపుపనులను సర్పంచ్ కూటమి నాయకులతో కలిపి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పలుచోట్ల రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. సమస్యను స్థానిక కూటమి నాయకులతో కలిసి శాసనసభ్యులు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి విధులు మంజూరు చేయించారన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 850 మీటర్లు సిమెంట్ రహదారి నిర్మాణానికి 40 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కూటమి నాయకుల సహకారంతో ఆ నిధులతో గ్రామంలో ప్రధాన రహదారిని కలిపి పలు లింక్ రోడ్లను నిర్మించనున్నామన్నారు. గ్రామం దినదిన అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణం కూటమి నాయకులు అందించే సహకారమేనని కొనియాడారు. గ్రామంలోని రహదారుల సమస్య పరిష్కారానికి కృషిచేసిన ఎమ్మెల్యే వెంకట్రాజుకు సర్పంచ్ నాగరాజు, కూటమి నాయకులుఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు సుంకర రామకృష?, జనసేన నాయకులు రుద్ర శ్రీనివాస్, గోపిశెట్టి అప్పలకొండ, గెడ సూర్యరావు, పాతాళం గణేష్, ఆకుల వివేక్, చింతా శ్రీను, గ్రామ కార్యదర్శి ఆదిలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ జనని, గ్రామ మాజీ సర్పంచులు సీమకుర్తి శివరామకృష?, వీరమల్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# డైమండ్స్ లయన్స్ జాతీయ గణిత దినోత్సవం వేడుకలు..

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 22.** అన్ని రంగాలలో గణితం ముఖ్యపాత్ర వహిస్తుంది అని
రిజియన్ చైర్ పర్సన్ లయన్ సుంకర శ్రీనివాస్ అన్నారు.
స్థానిక కోడే వెంకట్రావు హైస్కులు లో తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ వైస్ ప్రసిడెంట్ లయన్ మానేపల్లి వెంకట సునీల్ కుమార్ అధ్యక్షతన జాతీయ గణితదినోత్సవం శ్రీనివాస్ రామానుజన్ జయంతి ఘనంగా జరిపారు. లయన్స్ రిజియాన్ చైర్ పర్సన్ గుడ్ విల్ విజిట్ లో భాగంగా లయన్ సుంకర శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని జరుపుకుంటూ గణితశాస్త్ర ప్రాముఖ్యతను చాటడం, గణితాన్ని సరళంగా, ఆసక్తికరంగా మార్చి విద్యార్థులు కు అందించడం వల్ల ఉన్నత స్థాయి లో జీవిస్తారన్నారు లయన్స్
316జి జిల్లా చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ క ృష?ంరాజు మాట్లాడుతూ గణితం అనేది తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను మెరుగుపరచడానికి, మన దైనందిన జీవితాన్ని క్రమబద్ధీకరించడానికి, ఆర్థిక నిర్వహణకు, సైన్స్, ఇంజినీరింగ్, వైద్యం వంటి అనేక రంగాలలో కచ్చితత్వాన్ని సాధించడానికి చాలా ముఖ్యమైనదిబీ ఇది మన విశ్లేషణాత్మక సామర్థ్యాలను పెంచి, ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి ఒక ప్రాథమిక సాధనంగా పనిచేస్తుంది అన్ని రంగాలలో గణితం ముఖ్య పాత్ర పోషిస్తుంది అన్నారు.
లయన్ మానేపల్లి వెంకట సునీల్ కుమార్ మాట్లాడుతూ డైమండ్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రీనివాస్ రామానుజన్ జయంతి గణితదినోత్సవం వేడుకలు. డైమండ్స్ లయన్స్ క్లబ్ నిర్వహిస్తుంది అని ఈ సంవత్సరం మా తాత స్వర్గీయ డా కోడే వెంకట్రావు హైస్కులు లో నిర్వహించడం చాలా సంతోషం గా ఉందని ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు



తెలిపారు. లయన్ మానేపల్లి వెంకట సునీల్ కుమార్ సౌజన్యం తో అనంతరం క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయులు ఇ.క ృషా?రావు, గణిత ఉపాధ్యాయులు
టి.%జీ%జె.చైతన్య రాయ్. వి.వి.స్.స్.సుబ్బ లక్ష్మి కె.శ్రీ రామక ృష? డి.రాజు ఆర్ సి సుంకర శ్రీనివాస్ లను శాలువాలతో సత్కరించి లయన్స్ జ్ఞాపికలు అందించారు. అలానే గరల్స్ హైస్కులు లో లయన్ ఇంద్ర వాణి నిర్వహణ లో గణితదినోత్సవం జరిపారు మెథ్స్ టీచర్స్ కు సన్మానం జరిపి విద్యార్థుల కు కాంపిటేషన్ నిర్వహించారు విజేతలు కు ప్రధాన ఉపాధ్యాయులు చే సర్టిఫికెట్స్ అందించారు లయన్ ఇంద్ర వాణి మాట్లాడుతూ రీజియన్ చైర్ పర్సన్ విజిట్ లో విద్యార్థుల కు సూర్తీ కల్గించే కాంపిటేషన్ నిర్వహణ అభినందనీయం అని 316జి జిల్లా గవర్నర్ లయన్ పాపారావు నాయుడు ప్రసంశ సందేశం విద్యార్థులకు విపించారు.సారి ఈ కార్యక్రమం లో.ఎస్ వి సి. సత్తిబాబు.మానేపల్లి కిరణ్ కుమార్,కుందుం వెంకటేశ్వర రావుయర్రాఆంజనేయస్వామి. టి సత్యనారాయణ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆదిత్య యూనివర్సిటీలో ఆన్లైన్ సర్టిఫికేషన్ కోర్స్ ప్రారంభం



**గండేపల్లి , పెన్ పవర్ గండేపల్లి, 22** సూరంపాలెం లోని ఆదిత్య యూనివర్సిటీ లెర్నింగ్ అకాడమీ మరియు ఈ సి ఇ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఫండమెంటల్స్ టూ ఫ్రంట్ ఇయర్స్ : మోడరన్ ఆంటిన్నా టెక్నాలజీ మరియు పరిశోధన పై శిక్షణ తరగతులను ప్రారంభించినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. చాన్సలర్ డా. ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ డా. ఏ తాత బాబు , డా. సంజీవ్ కుమార్,డా. కోటేశ్వర రావు దీవెన ,డా. సి హెచ్ రవిశంకర్ మరియు డా. మనుముల శ్రీను బాబు ముఖ్యఅతిథిగా వ్యవహరించారు . అడ్వాన్స్ ఆంటెన్నాస్ ఫర్ మోడ్రన్ ఫైవ్ జి ,సిక్స్ జి , బ్రెస్ట్ క్యాన్సర్ డిటెక్షన్, ఏరోస్పేస్ అప్లికేషన్ లో ఆంటిన్నా డిజైన్ గురించి ప్రస్తుతమున్న శిక్షణ ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ శిక్షణ తరగతుల లో ప్రత్యేకమైన శిక్షణ ప్రణాళిక రూపకల్పన జరిగింది. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు మరియు పరిశోధన నిపుణులు ఆంటెన్నాస్ టెక్నాలజీ అడ్వాన్స్ లెవెల్ డిజైన్ గురించి ఈ కార్యక్రమం 5 రోజులు ఈ నెల 22వ తేదీ నుంచి (సాయంత్రం 6:00 గంటల నుండి 7:30 గంటల) 27వ తేదీ వరకు కొనసాగుతుందని డా. ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డా. ఎం బి శ్రీనివాస్, ప్రో-వైస్ చాన్సలర్ (అకాడెమిక్) డా. ఎస్ రమాశ్రీ, ప్రో-వైస్ చాన్సలర్ (ఇంజనీరింగ్ అండ్ సైన్స్) డా. ఎ రమేష్ , రిజిస్ట్రార్ డా. జి సురేష్, ఆదిత్య లెర్నింగ్ అకాడమీ కోఆర్డినేటర్ డా. ఐ వీరాంజనేయులు , ఈసిఇ హెడ్ అఫ్ డిపార్ట్మెంట్ డా. జి.శ్రీదేవి ,ఆదిత్య లెర్నింగ్ అకాడమీ మెంబెర్ డా.పాదర్తి విజయ్ కుమార్ మరియు , వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి.

* రాష్ట్ర విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 22.** శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి సన్నిధిలో కళ్యాణ మండపాన్ని ప్రభుత్వం సహాయ సహకారాలతో అతి త్వరలో అభివృద్ధి దిశగా పాయనిద్దామని రాష్ట్ర విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం
ముత్యాలఅంభాపురం
శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారినీ ఆయన సోమవారం దర్శించి, పూజలు నిర్వహించిన
అనంతరం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులుఅధ్యక్షులు అన్నం నేడి శ్రీనివాసరావు, మసే సత్య, పట్నాల సత్యవతి, ఉండి అన్నపూర్ణ, రాగాల రవి, ఎలమర్తి వీర్రాజు, మాదాసు త్రినాధ్ లక్ష్మి, రామ గాని భాస్కర్ సత్యనారాయణ, మకా శ్రీరామ్, కండెల్లి సుబ్బయ్యమ్మ, కుక్కునూరి వీర వెంకట దుర్గాప్రసాద్, కమిటీ సభ్యులుగా ప్రమాణ శ్రీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో అమ్మవారి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ సహాయ సహకారాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఆలయ ఆవరణలో కళ్యాణమండపం నిర్మించేందుకు ఆలయ కమిటీ సభ్యులు సహాయ సహకారాలు అవసరమని దీంతో రూ 60 లక్షల ప్రభుత్వ సహాయాన్ని కోరి కళ్యాణ మండపాన్ని పూర్తి చేద్దామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అడపా ప్రసాద్, పాలూరి వెంకటేశ్వరరావు, రామ్ లక్ష్మణ్, వాడపల్లి సుబ్బరాజు, తదితరులు కూటం నాయకులు పాల్గొన్నారు

## టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలను కలిసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్ కాకినాడ జిల్లాలోని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలను కలిసి కృతజ్ఞతలు తెలియజేసేందుకు సోమవారం 80 కార్లతో ర్యాలీగా కృతజ్ఞతా పర్యటన నిర్వహించారు. ముందుగా ఇర్రిపాకలో తన తండ్రి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిసి పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. అక్కడి నుంచి అన్నవరం వెళ్లి శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభను, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పను, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబును, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసి ఫోటో ఫ్రేమ్స్ జ్ఞాపికగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గాల టిడిపి నాయకులు, జగ్గంపేట నియోజకవర్గంలోని టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బుచ్చంపేట గ్రామంలో పేకాటరాళ్లు అరెస్ట్..



* కోరుకొండ ఎస్ఐ ఎస్. శ్రీనివాస్..

**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 22:** బుచ్చంపేట గ్రామంలో పేకాట రాయుడు అరెస్ట్ సోమవారం ఉదయం కోరుకొండ ఎస్ఐ కి రాబడిన సమాచారం మేరకు బుచ్చంపేట గ్రామ శివారుణ తన సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 5700 నగదు సీజ్ చేసి ఎఫ్ ఐ ఆర్ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.శ్రీనివాస్ నమోదు చేయడమైన అని తెలియజేశారు.

# ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** స్థానిక రావులమ్మ నగర్ లోని భాష్యం పాఠశాలలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావుల్లో రామానుజన్ ఒకరన్నారు. సంఖ్యా శాస్త్రంలో ఆయన చేసిన విశేష కృషికి గాను రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రదర్శించబడిన గణిత ప్రాజెక్టులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ ప్రాజెక్టుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.



విద్యార్థులకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇన్చార్జ్ గోవిందరాజు జాతీయ గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, గణిత ఉపాధ్యాయ ఉపాధ్యాయులు రమణ, పూజ, మౌనిక, కళ్యాణి, సురేఖ, వీర జ్యోతి పాల్గొన్నారు.

## గోత్తి కోయలకు నిత్యవసర వస్తువులు,దుస్తులు పంపిణీ చేసిన సిఐ కన్నప్ప రాజు



**-పిల్లలతో సిఐ కన్నప్ప రాజు**
**-తల్లిదండ్రులలో ఆనందం**

**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 22.** మండలంలో వలస గొత్తి కోయలు నివసిస్తున్న కన్నాపురం గ్రామంలోని వారికి ఎటపాక సిఐ కన్నప్ప రాజు,కూనవరం ఎస్ ఐ బి రామకృష్ణ,సిబ్బందితో కలిసి గుత్తి కోయలకు నిత్యవసర వస్తువులు, దుస్తులను అందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మీ గ్రామంలో ఏ సమస్య వచ్చిన, సమాచారం అందించినట్లయితే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. మీ కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్క చిన్నారిని బడికి పంపాలని తద్వారా వారి యొక్క జీవిత గమనం బంగారు భవిష్యత్తుగా మారుతుందని తెలిపారు. గొత్తి కోయ పిల్లలతో సిఐ కన్నప్ప వారిలో ఒకరిలా కలిసిపోవడంతో పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్త పరిచారు. 35 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు,దుస్తులు అందించారు.

## జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 22:** జిల్లా ప్రభుత్వ యంత్రాంగం, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మంజీర హెూటల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జి జిల్లా కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా హాజరైన ప్రజా ప్రతినిధులు, మత పెద్దలు, క్రైస్తవ సోదర, సోదరీమణులు, జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది జిల్లా ప్రజలందరికీ ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్ శుభాకాంక్షలు



తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, క్షమ, త్యాగం వంటి మానవీయ విలువలను గుర్తు చేస్తుందని అన్నారు. పండుగలు సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.
సభాధ్యక్షులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలు, వర్గాలకు సమాన గౌరవంతో పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నదని అన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ క్రీస్తు మార్గం అనుసరణీయమని, ఆయన బోధనలు భారతీయుల హృదయాలను ఆకట్టుకున్నాయని తెలిపారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ క్రీస్తు బోధనల ద్వారా కరుణ, దాతృత్వం, ప్రేమ భావం నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ కె. ప్రతాప్ సిన్హా మాట్లాడుతూ , క్రీస్తు మానవాళికి ప్రేమ, శాంతి మార్గం చూపారని పేర్కొన్నారు. క్రైస్తవులకు, సంస్థలకు ప్రభుత్వ సహకారం కొనసాగాలని కోరారు.
ఈ సందర్భంగా మత పెద్దలు, ఫాస్టర్ లు జిల్లా ప్రజల శాంతి, సమైక్యత, సంక్షేమం కోసం ప్రార్థనలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖాధికారి మెల్లిమి సునీల్ కుమార్, డా. కె. సుధీర్ కుమార్, జుహానీ హాలోనెస్, రాజమండ్రి పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పి. టాటి విక్టర్, డా. కె. మోసెస్ బాబు, రెవ్. టి. కుమార్, బిషప్ బత్తిన రాజు, కాశీ నవీన్ కుమార్, ఉప్పులూరి జానకి రామయ్య, గాలి సుబ్బరాజు, కె. మోజెస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# 20 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్ట్



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** జగ్గంపేట నుంచి గోకవరం వెళ్లే దారిలో పోలవరం కెనాల్ వద్ద సారా తరలిస్తున్న వ్యక్తిని జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు సోమవారం అరెస్టు చేశారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన తోట మణి స్వామి 20 లీటర్ల నాటు సారాను మోటార్ సైకిల్ పై తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి ముద్దాయిని కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు. ఇతని పై ఇప్పటివరకు పది కేసులు నమోదయ్యాయన్నారు. జగ్గంపేట మండల గ్రామంలో ఎక్కడైనా సారా తయారుచేసిన, సారా అమ్మినట్లు తెలిసిన తమకు సమాచారం అందించాలన్నారు. సారా తయారీదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు




**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 22:** గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138వ. జయంతి వేడుకలు మండలంలోని పలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు . స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల లో ఈ సందర్భంగా



జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని గణిత టాలెంట్ టెస్ట్, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు, గణిత బోధనోపకరణ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్ వరలక్ష్మి, ఉపాధ్యాయ బృందం శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గణిత ఉపాధ్యాయులు అయిన విజయ కుమారి, అన్నపూర్ణ ఆధ్వర్యంలో విద్యార్థినులు ప్రదర్శించిన టి ఎల్ ఎం ప్రదర్శన, గణిత రంగవల్లులు చూపరులను ఆకట్టుకున్నాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మెమంటోలను, బహుమతులను పంపిణీ చేశారు. గణిత ఉపాధ్యాయులు ఐన విజయ కుమారి లను గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు. ఝాన్సీరాణి , వరలక్ష్మి ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం లక్ష్మి ఘనంగా సత్కరించారు. ఇది ఇలా ఉండగా కస్తూరిబా బాలిక విద్యాలయం లో ప్రిన్సిపాల్ పద్మావతి ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి .ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ లావణ్య, పిడి చిన్న పాప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com